అనుదినం... జనస్వరం
మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మేడే ప్రత్యేక అనుబంధం

ప్రత్యేక సంచిక

12 పేజీలు | బుధవారం 01 మే 2024 | www.navatelangana.com



మేడే స్ఫూర్తితో..

మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తుల్ని ఓడిద్దాం


- శ్రామికవర్గ అంతర్జాతీయ వాదం వర్ధిల్లాలి
- 8 గంటల పనిదినం, కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవాలి
- ఎన్నికల్లో కార్పొరేట్, మతోన్మాద శక్తుల్ని ఓడించాలి
- శ్రామికుల్ని కలుపుకుని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మేడే' స్ఫూర్తితో మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తుల్ని ఓడించాల్సిన కర్తవ్యం కార్మిక వర్గంపై ఉందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. మేడే సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. శ్రామిక వర్గ అంతర్జాతీయ వాదం వర్ధిల్లాల్సిన అవసరముందన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినం, కార్మిక చట్టాలు, హక్కుల్ని రక్షించు కునేందుకు మరో మారు సమరశీలంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. 1886 మే 1న అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం లక్షలాది మంది కార్మికులు నిర్వహించిన ప్రదర్శనపై అనాటి పాలక వర్గం ఆదేశాలతో పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారన్నారు. ఆ దాష్టికాన్నే మేడే పోరాట వీరులు విరోఛితంగా ప్రతిఘటించారని గుర్తు చేశారు. రక్తతర్పణతో నిఖిలించబడిన మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమన్నారు. ఆ పోరాట స్ఫూర్తితోనే ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి అనేక చట్టాల్ని, హక్కుల్ని సాధించుకున్న పరిస్థితి ఉందన్నారు. దేశంలో కార్పొరేట్, మతోన్మాద, విచ్ఛిన్నరక శక్తులు అధికారం చెలాయిస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక రక్షణ చట్టాల్ని కాలరాస్తున్నారన్నారు. హక్కుల్ని హరిస్తూ పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేందుకు పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పదేళ్ల మోడీ సర్కార్ నిరంకుశ ధోరణులకు పాల్పడుతుందని పేర్కొన్నార. బూటకపు వాగ్దానాలతో ప్రజల్ని భ్రమలకు గురి చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రాణతర్పణ గావించి సాధించుకున్న 8 గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటల పని విధానాన్ని బీజేపీ అమలు చేస్తుందన్నారు. పని గంటలు పెంచి యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించే బాధ్యతను కార్మిక వర్గం తీసుకోవాలన్నారు. ఏ హక్కుల్లేని స్వాతంత్ర్యోదమ కాలంలోనే బ్రిటీషోళ్లతో కొట్లాడి సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ప్రాతినిధ్యపు హక్కును సాధించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ హక్కుల్ని కాలరాస్తూ బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్నీ నిర్వీర్యం చేయడమే కాకుండా తన సన్నిహితులైన కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. దేశ ఆర్థిక సార్వభౌమత్వ పరిరక్షణలో కీలక పాత్ర వహించే ప్రభుత్వ రంగం పూర్తిగా ధ్వంసం చేయబడుతుందన్నారు. కనీస వేతనాల్ని అమలు చేయకుండా అడ్డుపడుతుందన్నారు. మరో పక్క బీజేపీ ప్రభుత్వం లౌకిక, ప్రజాతంత్ర మౌళిక విలువలను మట్టుపెట్టే విధంగా నిరంకుశం వైపు దేశాన్ని తీసుకెళ్తున్నారన్నారు. బీజేపీ విధానాల వల్ల దేశంలో కుల, మత, ప్రాంతీయ, భాషా విభేదాల్ని రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందుతున్న పరిస్థితి ఉందన్నారు. బీజేపీ తన రాజకీయ, సామాజిక, సాంస్కృతిక ప్రయోజనాల కోసం కార్మిక వర్గంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తుందన్నారు. ప్రజలు, కార్మికుల మధ్య చీలికలు సృష్టించి మతోన్మాద, జాతీయోన్మాదాన్ని రెచ్చగొడుతున్న దుస్థితి కొనసాగుతుందన్నారు. తమ సమస్యలకు కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల్లో ఉందని గ్రహించకుండా వారిలో పోరాట చైతన్యాన్ని దెబ్బతీయాలని చూస్తుందన్నారు. మోడీ కపట నాటకాన్ని కార్మికులు, శ్రామికులు అర్థం చేసుకుని ప్రత్యామ్నాయ బావజాంతో ముందుకు సాగాలని కోరారు. దేశంలో సంపద కొందరి దగ్గరే పోగవుతుందని, దీంతో పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారు. అసమానతల భారత దేశాన్ని తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు, రైతులు, ఉద్యోగులు, యువజనులు, మహిళలు సంఘటితంగా పోరాడాల్సిన అవసరముందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్రతి కార్మికుడు కృషి చేయాలన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే కార్మిక వర్గానికి కనీసం యూనియన్ పెట్టుకునే హక్కును కూడా హరించి వేస్తారన్నారు. పెట్టుబడిదారులు, యజమానుల ప్రయోజనాల కోసం వారికి అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ కార్మికులు మరింత దోపిడికి గరయ్యేందుకు వీలుగా చట్టాల్ని మారుస్తున్నారన్నారు. దేశంలో పదేళ్ల పాలనలో చెప్పుకోదగిన మంచిపనంటూ ఏదీ లేదన్నారు. దేవున్ని రాజకీయాల్లో లాగి మతం పేరిట ప్రజల్ని చీలుస్తున్న దుస్థితి ఉందన్నారు. లౌకిక విధానానికి కట్టుబడిన బీజేపీయేతర శక్తుల్ని గెలిపించాలని సూచించారు. ఇండియా కూటమి అభ్యర్థుల్ని బలపర్చడమంటే దేశంలో మతోన్మాద బీజేపీని అడ్డుకోవడమే అన్నారు. కార్మికులు సైతం రాజకీయ కర్తవ్యాల్ని ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు. కంపెనీల వద్దనే కార్మిక జెండాను ఎగరేయడం కాదు నివాస ప్రాంతాల్లోనూ ఎర్రజెండాను ఎగురవేయాలని కోరారు. మేడే సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు, శ్రామికులు, వ్యవసాయ కూలీలు ఇతర వర్గాల వాళ్లంతా మేడే ఉత్సవాల్లో పాల్గొన్నాని పేర్కొన్నారు. పారిశ్రామిక వాడల్లో ఎర్రజెండాలు ఎగరేసి సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భారీ ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో అనుసరించాల్సిన వైఖర్ని చెప్పనున్నట్లు తెలిపారు. బీజేపీ, దాని అనుబంధ పార్టీలను దేశంలో అధికారంలోకి రాకుండా నిలువరేంచే పద్దతిలో కార్మికులు ఎన్నికల్లో పనిచేయాలన్నారు. మేడే స్ఫూర్తిని పొందడమంటే మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తుల్ని ఓడించడమేనన్నారు. అలాంటి కర్తవ్యాన్ని కార్మిక వర్గం నిర్వహించేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.

నీలాంటి నేతలు ఎందరయ్యా.. సుందరయ్యా



దక్షిణా భారతదేశం కమ్యూనిస్టు ఉధ్యమనేత వీరతెలంగాణ సాయుధ పోరాటం యోధుడు కా. పుచ్చల పల్లి సుందరయ్య 111వ జయంతి ఈ రోజు జరుపుకుంటున్నాము. భారతదేశంలో ప్రస్థుతము ఉన్న రాజకీయ నేపథ్యంలో సుందరయ్యలాంటి నేతను స్మరించుకోవడం అత్యంత ప్రాముఖ్యమైనది. నేటి రాజకీయ నాయకుల యొక్క హంగు అర్భాటాలు,పార్టీలు మార్పులు, చేరికలు చూస్తుంటే రాజకీయం అనేది ఒక ఉపాధి కల్పించే ఉద్యోగముగా మారిపోయింది. ఏ పార్టీ నాయకుడు ఏ రాజు ఏ పార్టీల ఉంటాడో తెలియని పరిస్థితి. అధికారమే ప్రధానం గా ఈ నాటి రాజకీయ నాయకులు మారిపోయారు. పదవి, అధికారం లేనిచో రాజకీయాలలో నిలబడే పరిస్థితి లేకుండా పోయిందనే భావన అనేక రాజకీయ పార్టీలలో ఉంది.

కులం, మతం, ప్రాంతయ, బాషా పేరు మీద విచ్ఛిన్నకర విధ్వాంసాన్ని రెచ్చగొట్టి ప్రజల మెదళ్ళలో విద్వేషాన్ని కల్పించి, ఓట్లు నోట్ల రూపంలో కట్టడి చేసి పబ్బంగడుపుకుంటున్నారు. దేశంలో బీ.జే.పీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత విద్వేషాన్ని రెచ్చగొట్టి పరిస్థితి నేడు మనం చూస్తున్నాము. భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, ముస్లిం, రిజర్వేషన్ల్ రద్దు చేస్తామని, మత ప్రతిపాదికన దేశ పౌరసత్వం ఇవ్వడం లాంటి మాటలు ఈ రోజు బీజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని నిసిగ్గుగా వాగ్దానాలు ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ చేయడం, ఒక పన్ను, ఒక మతం, ఒకే తిండి, ఒకే బాషా లాంటి పరిస్థితి భవిష్యత్‌లో రాబోతుంది. జర్నలిస్టులపై దాడులు, నిర్బంధాలు, సోషల్ మిడియాలో ఆంక్షలు, కార్మికచట్టాలు రద్దు, రైతాంగ వ్యతిరేక చట్టాలు అమలుకై బీజపీ ప్రయత్నిస్తుంది. ఇలాంటి అప్రకటిత ఎమర్జెన్సీపై మరింత పోరాటాలు నిర్వహించాల్సిన సందర్భంలో సుందరయ్య లాంటి మహన్నోత నేతలను స్మరించుకోవాల్సిన అవసరము ఉంది.

సుందరయ్య గారు ఆనాడే ఎం.పీ గా ఉండి నిరాండబారంగా జీవిస్తు సైకిల్ పైన పార్లమెంట్‌కు వెళ్ళిన వ్యక్తి. తనకున్న ఆస్థి మొత్తం కార్మికులకు, వ్యవసాయ కూలీలకు దారతత్తం చేశారు. పిల్లలు పుడితే స్వార్థం పెరుగుతుందని, కుటుంబ నియంత్రణ అపరేషన్ చేసుకొని, తన జీవితం మొత్తం ప్రజలకు కమ్యూనిస్టు పార్టీకి సేవలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్ట్‌లపై అధ్యయనం, వీరతెలంగాణలో సాయుధపోరాటం, కరువు పరిస్థితిలో ప్రజల మధ్యలో ఉండి సేవా కార్యక్రమాలు, రాజకీయ అనుకూలత పరిస్థితిలో ప్రజల మధ్య ఉంటు, అనేక అంశాలపైన అధ్యమనం చేస్తు ప్రజా పోరాటాలు నిర్మించిన గొప్ప వ్యక్తి. అనేక సంక్షోబాలు, నిర్బందాలు, విచ్ఛిన్నం లాంటి పార్టీలో ప్రబలిన కమ్యూనిస్టు పార్టీ విస్థరణ సమాసమాజస్థాపన కోసము నిరంతరము పోరాటాలు, నిర్వషించిన వ్యక్తి. ఈ నాటి రాజకీయ పరిస్థితులకు దేశంలో ఉన్న అనేక సమస్యలకు కమ్యూనిస్టు పార్టీ మాత్రమే సరైన మార్గదర్శి చూపగలదు. నేటి యువత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత కా.పుచ్చలపల్లి సుందరయ్యగారిని ఆదర్శంగా తీసుకోవాలి. జన్మదినం సందర్భముగా నీలాంటి నేతలు ఎందరయ్య అని ప్రశ్నించుకోవాల్సిన పరిస్థితి ఉంది.

- ఎం.రేవంత్ కుమార్

ఆదరణ కోల్పోతున్న ఆటో రిక్షా..

- కార్మికులకేదీ రక్షణ?
- దినదిన గండంగా సివిల్ సప్లయి హమాలీల బతుకులు



నవతెలంగాణ-జహీరాబాద్

రానురాను కూలీలు, కార్మికుల పరిస్థితి దయనీయంగా మారుతున్నది. నాయకులు వారిని కేవలం ఓ ఓటుబ్యాంకు కింద మాత్రమే చూస్తుండడంతో.. కార్మిక వర్గం కేవలం పనిచేసే మిషన్‌లా తయారైంది. ఎక్కడైనా కార్మికులు పనికి తగిన వేతనమడిగితే.. వారిపై లాఠీచార్జ్‌లు నిత్యం కృత్యమవుతున్నాయి. నాయకులను ఎన్నుకునేది కూలీలు, పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే.. కానీ వారి ఓటు విలువకేవలం ఐదేండ్లకొకసారే కావడంతో వారిపై ఇంత చిన్న చూపు. ఇంత జరుగుతున్నా కొంతమంది కార్మిక వర్గ స్ఫూర్తికే విఘాతం కల్పిస్తూ.. యాజమాన్యాలకు తొత్తులుగా మారి తోటి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

నాడు చికాగోలోని కార్మికులు నడుము బిగించి ఎర్ర జెండాను పట్టుకుని మా విలువెంటో తెలుపుతామని.. రక్తపు మడుగులను సైతం లెక్కచేయకుండా ఉద్యమిస్తేనే ఈ 8 గంటల పనివిధానం అమలవుతున్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేడు కొంతమంది కార్మికులు ఈ విషయాన్ని మర్చిపోయి.. నేడు కార్మిక వర్గాల్లో చిచ్చులు తెచ్చి యజమాన్యాలకు బానిసలుగా మారుతున్నారు. ఇలాగైతే కార్మిక హక్కులకు రక్షణ ఎలా ఉటుంది.. ఆ కార్మికుల్లో చికాగో ఉద్యమ స్ఫూర్తి ఏడికిపోయినట్టు. ఒక హమాలీ కార్మికుడు సచ్చెంత వరకు హమాలీగానే మిగిలిపోతున్నాడు. కనీస సౌక ర్యాలు కూడా పొందట్లేదు. ప్రభుత్వాలు కూడా కార్మిక వర్గ సంక్షేమానికి ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరం. అంతేకాకుండా ప్రభుత్వ స్థలాలను కారుచౌకకు పెత్తందారులకు అప్పుజెబుతుంటే.. కష్టాన్ని నమ్ముకున్న కూలీలు, కార్మికులు మాత్రం గూడు లేక ఇబ్బందులు పడుతున్నాడు.

'రిమ్‌జిమ్ రిమ్‌జిమ్ హైదరాబాద్ రిక్షావాలా జిందాబాద్' అంటూ ఓ సినిమాలో రిక్షా కార్మికుడు హుషారుగా పాడిన పాట గుర్తుండే ఉంటుంది. రంగు రంగుల సీటు, టాపుతో అందంగా అలంకరించి హరన్ మోగి స్తూ రోడ్డుపై వెళ్లే రిక్షా బండ్లు ప్రస్తుతం కనుమరుగ య్యాం ఐ. ఉరుకుల పరుగుల జీవనానికి అలవాటు పడిన ప్రజలు ఆటో రిక్షాల్లో ప్రయాణిస్తూ మూడు చక్రాల రిమ్‌జిమ్ రిమ్‌జి మ్ రిక్షాల వైపు కన్నెత్తి కుడా చూడటం లేదు. దాంతో అవి సరుకు రవాణాకు మాత్రమే పరిమితమవుతున్నాయి. కొన్ని సంధర్బాల్లో అదీ కుడా లేక దినదిన గండంగా జీవన రిక్షాను లాగుతున్నారు. జిల్లా సరిహద్దు పట్టణమైన జహీరాబాద్‌లో అప్పట్లో 500లపై రిక్షాలుండేవి. అధికారులు కార్యాలయాలకు వెళ్లెందుకు, చిన్నారులను పాఠశాలలకు పంపేందుకు, వివిధ వాణిజ్య వ్యాపార, ప్రభుత్వ ప్రకటనలకు, ఇతర రవాణా కోసం వాటినే వినియోంగిచేవారు. చివరికి ఎన్నికల సమయంలో ప్రధాన పోటీదారులు సైతం రిక్షా కార్మికుల ఇండ్ల వద్దకు వెళ్లి వారి యోగ క్షేమాల గురించి హమీల వర్షాన్ని కురిపించేవారు. రాష్ట్ర స్థాయి నాయకులు వస్తే వారిని ఊరేగింపు నిర్వహించేందుకు సైతం రిక్షా వాళ్లనే ఉపయోగించేవారు. ప్రస్తుతం పట్టణంలో 50 మాత్రమే నడుస్తు న్నాయి. అందులో జనం ప్రయాణించడం మానేశారు. రోజు రూ.50 సంపాదించడం గగనమవుతోందని కార్మికులు తెలిపారు. రిక్షా కార్మికులకు ప్రభుత్వం చేయూతనిచ్చే జనశ్రీ భీమా యోజన అమలు చేస్తున్నా.. అదీ అందడం లేదు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.లక్ష, అంగవైకల్యం కలిగితే రూ.30 వేలు అందించాలని ఉత్తర్వులున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పశ్చిమ బెంగాల్, కేరళ, మహరాష్ట్రలో రిక్షావాలాలకు ఇళ్లు, ఫింఛన్లు, పిఎఫ్ సౌకర్యాలను కల్పిస్తున్నారు.

దినదిన గండంగా ఆటో రిక్షాల పరిస్థితి..

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించిన అప్పటి నుంచి ఆటో, రిక్షాల పరిస్థితి మరీ దారుణం అయింది. నిరుద్యోగులు, కాస్త చదువుకున్న వారు ఎక్కడా ఉద్యోగం లబించకుంటే కొద్దిపాటి పెట్టుబడితో ఆటోరిక్ష నడుపుతూ జీవనోపాధి పొందుతున్నారు. నెల వారి చెల్లింపులతో వాహనాన్ని తీసుకుని.. కడుపు నింపు కుంటున్నారు. కాగా ఉచిత ప్రయాణ సౌకర్యంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇంత జరిగినా ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందట్లేదని వారు వాపోతున్నారు. ఫైనాన్స్‌ల్లో అటోలను తీసుకుకోవడంతో.. ప్రస్తుత పరిస్థితుల్లో కిస్తీలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ వారు ఆటోలు లాక్కొని పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలోనే 5 వేలకు పైగా అటోకార్మికులు కుటుంబాలు ఉన్నట్టు సమాచారం. నేడు ఆటోలు నడవకపోవడంతో వారి కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నాయి.



మేడే పోరాట స్ఫూర్తి

-మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే పోరాటాలకు స్ఫూర్తి అని, లక్షలాది మంది రక్తతర్పణ చేసిన ఫలితంగానే 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని తెలంగాణ మెడికల్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి అన్నారు. 139వ మేడే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. పని గంటలు తగ్గించాలని అమెరికా సికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రదర్శన నిర్వహిస్తే సహించలేని అప్పటి ప్రభుత్వం పోలీసుల్ని ఉసిగొల్పి కాల్పులకు పాల్పడిందన్నారు. ఆ కాల్పుల్లో వేలాది మంది కార్మికులు నేలకొరిగారన్నారు. ఆ రక్తంలో తడిసిన ఎర్రజెండా పోరాటాలకు చిహ్నంగా మారిందన్నారు. ఎర్రజెండా నీడన కార్మికవర్గం పోరాడి అనేక హక్కులు, చట్టాల్ని సాధించుకున్న చరిత్ర ఉందన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదంతో ప్రతి ఏడా మేడే ఉత్సవాలను కార్మిక వర్గం ఘనంగా నిర్వహించుకుంటుందన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలో వివిద యూనియన్ల ఆధ్వర్యంలో కార్మికులు అదే విధంగా పేదలు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోనున్నారన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కార్మికుల్ని పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. కనీస వేతనాలు అమలు



కావడంలేదన్నారు. జీతభత్యాల పెంపు కోసం సీఐటీయూ కార్మికుల పక్షాన నికరంగా నిలబడి పోరాడుతుందన్నారు. శ్రమ దోపిడికి గురవుతున్న కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, మహిళలు, దళితులు, గిరిజనులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందన్నారు. దేశంలో బీజేపీ పదేళ్ల పాలనలో కార్మికులు, ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు కాలరాయబడ్డాయని పేర్కొన్నారు. చేసేందుకు పనిలేక, చేసిన పనికి సరిపడ వేతనం దక్కక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రజలు, కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా ధరల్ని పెంచిందన్నారు. ధరల పెరుగుదల వల్ల కార్మికులు, పేద ప్రజలు మూడు పూటల భోజనం చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక హక్కుల్ని లేకుండా చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రమాదముందన్నారు. కార్మికులు జీతభత్యాల పోరటాలే కాకుండా రాజకీయ పోరాటం కూడా చేయాల్సిన అవసరముందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. సమస్యల్ని సృష్టించడమే కాకుండా ఆ సమస్యలపై పోరాడుతున్న కార్మికుల్ని ఐక్యంగా ఉండకుండా మతం పేరిట చీలిక పెట్టి లబ్ధిపొందాలని బీజేపీ చూస్తుందన్నారు.

బీజేపీ విధానాలతో..

ఆర్థిక అసమానతలు పెరిగాయి

మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి... నవతెలంగాణతో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

బీజేపీ అనుసరించిన విధానాల వల్ల ఆర్థిక అసమా నతలు పెరిగాయని, అంతర్జాతీయ కార్మిక వర్గం ఐక్యతకు, చైతన్యానికి ప్రతి రూపమైన మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లిఖార్జున్ అన్నారు. మేడే సందర్భంగా నవతెలంగాణ మెదక్ ప్రతినిధితో మాట్లాడారు.

అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, హక్కులు అమలు చేయలేదన్నారు. కార్మికులకు కనీస వేతనం పెరిగిన ధరలకు అనుగుణంగా రు,26వేల వేతనం పెంచాలనే డిమాండును పట్టించు కోడం లేదన్నారు. నిత్యావసర సరకుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై మోయలేని భారం వేసింది, ప్రజా పంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులపై దాడి పెరిగింద న్నారు. 44 కేంద్ర కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసిం ది. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. వీటివల్ల దేశ స్వాతంత్ర్యానికి ముందు, తరువాత కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కాలరాశారని ఆయన తెలిపారు. అసంఘటితరంగంలో పనిచేసే భవన నిర్మాణ కార్మికులు, ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు, హామా లీలతో పాటు బీడీ, చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సంక్షే మం కోసం ఉన్న అనేక స్కీమ్‌లు, బీమా పథకాలు రద్దు చేసింది. సంక్షేమ పథకాలు రద్దు చేసింది. ఐసీడీఎస్ (అంగన్‌వాడీ), మధ్య హ్న భోజనం ఉపాధి హామీ, నేషనల్ హల్త్ మిషన్, సర్వశిక్ష అభియాన్ రంగాలకు కేంద్ర బడ్జెట్‌లో కోతలు విధించింది. ఫలితంగా రాష్ట్రంలోని అంగన్‌వాడీ, ఆశాలు, ఎఎన్ఎంలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఎన్‌హెచ్ఎం, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ, వివోఏ తదితరులను కార్మికులుగా గుర్తించడం లేదు. వేతనాలు పెంచలేదు. ఆర్టీసీ మనుగడకే ప్రమాదకరమైన మోటార్ వాహన చట్టానికి సవరణ చట్టం చేసింది.

బీజేపీ 10 సం,,రాల పాలనలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలంటూ మోసం చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు వారికి కట్టబెట్టేందుకు తీవ్రంగా, ప్రయత్నం చేసింది. జీవిత బీమా సంస్థ ఎల్ఐసి, జిఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వేలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్. జాతీయ రహదారులు, విద్యుత్, బొగ్గుబావులు, గోడౌన్స్, పోర్టులు, విమానాశ్రయాలు ప్రైవేటీకరిస్తున్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులు 27 ఉంటే 12కు కుదించారు. బ్యాంకుల సంస్కరణల వల్ల ఉద్యోగులు నష్టపోయారు. పోస్టల్, టెలికాంలో అనేక సేవలు ప్రైవేట్ వారికి అప్పగించారు. భారతదేశానికి వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ సంస్థలను అంబానీ, ఆదాని, టాటా లాంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టారు. 41 డిఫెన్స్ సంస్థల్లో విదేశీ పెట్టుబడులకు అవకాశం ఇచ్చారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడ్తూ పార్లమెంట్ లోపల, బయట సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేసింది. కార్మిక సమ్మెలను బలపరిచింది.

మోసగింపబడిన శ్రామికవర్గం..

మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం తన కార్పొరేట్ యజమానులకు సేవ చేసేందుకు నయా ఉదారవాద విధానాలను అనుసరించాలని నిశ్చయించుకుంది, మన రాజ్యాంగాన్ని, మన దేశ ప్రజాస్వామ్యం, లౌకిక లక్షణాన్ని ధ్వంసం చేయాలని నిర్ణయించుకుంది, దేశాన్ని మతోన్మాద హిందూ రాష్ట్రంగా మార్చాలనే ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ రాజకీయ ప్రాజెక్టును వేగంగా అమలు చేయాలనుకుంటుంది. ఆ లక్ష్యాన్ని సాధించడానికి మోడీ, బీజేపీ కార్పొరేట్ నియంత్రిత మీడియా సహాయంతో కార్పొరేట్ల భారీ విరాళాలను ఉపయోగించి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారు.

మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులకే కాదు, అన్ని వర్గాల ప్రజలకు, మొత్తం దేశానికే ద్రోహం చేసింది. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ద్వారా తగిన శాస్తి చెయ్యాలి. రాబోయే పార్టమెంటు ఎన్నికలలో మన దేశంలోని శ్రామిక ప్రజలు చేయవలసింది అదే. నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా, నిజమైన సాధికారత కోసం ఐక్య పోరాటాలు కొనసాగించడానికి ఇది అవసరం. రైతులు, అన్ని శ్రామికవర్గాల ప్రజలు తమ డిమాండ్లపై చేస్తున్న పోరాటాలకు వామపక్షాలు నిరంతరం మద్దతు ఇస్తున్నాయి. రాజ్యాంగాన్ని, దాని లౌకిక స్వభావాన్ని కాపాడేందుకు వారు పోరాడుతున్నారు. మతోన్మాద విభజన శక్తులను ఎదిరిస్తూ, శ్రామికవర్గ ఐక్యతను పటిష్టం చేయడంలో వారు ముందంజలో ఉన్నారు. పార్లమెంట్‌లో బలమైన వామపక్షాలు ఉంటే పార్లమెంట్‌లో ప్రజల సమస్యలు, వారి గొంతులు ప్రతిధ్వనించడం గ్యారెంటీ అని అనుభవం తెలియజేస్తోంది. శ్రామికవర్గం మరియు ప్రజలలో ఈ చైతన్యం కల్పించడం కార్మిక సంఘాల ముందున్న కర్తవ్యం. పార్లమెంటులో వామపక్షాల ఉనికిని పెద్దఎత్తున ప్రదర్శించడం చాలా అవసరం.

కార్మిక ఐక్యతకు సంకేతం... మేడే దినోత్సవం



అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా 20 గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8 గంటల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడీదారి వర్గాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గం సాగించిన పోరాటాన్ని అణిచివేయటానికి పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ యంత్రాంగం దుర్మార్గమైన చర్యలకు పూనుకొన్నాయి. 8 గంటల పనిదినం కోసం 1886 మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మికవర్గం పిలుపునిచ్చింది. మే 3వ తేదీన "మెకార్మిక్ హార్వెష్టర్ వర్క్స్" వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు.

ఈ సంఘటనకు నిరసనగా మే 4వ తేదీన 'హేమార్కెట్ స్క్వేర్'లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్, కార్మికులనుద్దేశించి ప్రసంగిం చారు. కొద్దిసేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుందనగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటన లో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్ద ఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడీదారి వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది.

అనంతరం జరిగిన బూటకపు విచారణలో 'హేమార్కెట్ స్క్వేర్'లో ప్రసంగించిన కార్మిక నాయకులు పార్సన్స్, స్పైస్‌లకు ఉరిశిక్ష, ఫియల్డన్, స్కాట్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్‌లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం, కార్మిక నాయకులు స్పైస్ కార్మిక వర్గ చైతన్యాన్ని గూర్చి హెచ్చరిస్తూ "మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీన స్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కాని అక్కడ, ఇక్కడ మీ ముందు, వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతర జ్వాల. దీనిని మీరు ఆపలేరు" అని స్పైస్ పేర్కొన్నారు.

1888 డిసెంబర్‌లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889 జూలైలో 2వ అంతర్జాతీయ కార్మికసంస్థ, 1890 మే '1' తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా "మేడే" పాటించాలని పిలుపునిచ్చాయి. మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వే కార్మికులు 8 గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923 మే 1న మన దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు బీచ్‌లో కా॥సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో మేడే జరిగింది. 1967లో పశ్చిమబెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 'మేడే' ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది.

ప్రపంచబ్యాంకు, ఐఎమ్ఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మిక చట్టాలలో మార్పులు విఆర్ఎస్, పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఏ నిలుపుదల, ఎల్‌టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధ రకాల అడ్వాన్సులు, అలవెన్సులు, సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహరణ వంటి అంశాలు కార్మిక వర్గాన్ని తీవ్ర పోరాటాల వైపు నెట్టుతున్నాయి.

లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రైవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా మార్పుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగాను, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవిగాను ఉండి కార్మిక వర్గ భవిష్యత్తును సవాలు చేస్తున్నవి. దేశ కార్మిక వర్గంలో 60%గా ఉన్న వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం లేకపోగా వ్యవసాయ చట్టాలలో మార్పుల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమించింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల, వ్యవసాయ రంగ దయనీయ పరిస్థితులను దేశ ప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి మరల దేశ రైతాంగం ఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.

దేశ కార్మిక వర్గంలో అధికశాతంగా వున్న అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించవలసివుంది. డబ్ల్యూటిఓ నిబంధనలకు తలొగ్గి దిగుమ తులపై పరిమాణాత్మక ఆంక్షలు తొలగిం చటం వలన దేశీయ పరిశ్రమ దివాళా తీస్తోం ది. చిన్న మరియు సూక్ష్మ తరహా పరిశ్రమలు అనేకం లక్షలాదిగా మూతపడుతున్నాయి.

అన్ని రకాల సీలింగులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసుకురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక ప్రక్క ప్రభుత్వం పిఎఫ్ పై వడ్డీ తగ్గింపు, ఏపిఎఫ్‌పై ఇన్‌కంటాక్స్ విధించటం, నూతన పెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థ ను దారిలో పెట్టాలనే సాకుతో, కఠిన నిర్ణయాలు పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మిక వ్యతిరేక నిర్ణయాలను, సవాళ్ళ ను ఎదుర్కునే సంసిద్ధతతో కార్మికులు, ఉద్యోగులు భవిష్య త్తులో కార్యోన్ముఖులవటం నేటి మన "మేడే" ప్రధాన కర్తవ్యం.



ఇన్సూరెన్స్, డిఫెన్స్, రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతో పాటుగా క్రమేపీ ఎఫ్‌డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్‌మెంట్ విధానాన్ని అమలుచేస్తున్నారు. కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా మార్పుచేయడంతో పాటు వాటిని దేశ వ్యాప్తంగా అమలుచేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది.

సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో "హైర్ అండ్ ఫైర్", కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను అమలు పరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యటనలకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయరంగం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయ పరిస్థితికి దేశం దిగజారింది.

ప్రణాళికా సంఘాన్ని రద్దుచేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్ల రద్దు, జిఎస్‌టి, న్యాయవ్యవస్థలో జోక్యం, బ్యాంకుల విలీనం, ఎల్ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్‌మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా-కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి.

దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని, సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతో పాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయాల్లో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు.

పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురిఅవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం ప్రభుత్వరంగ సంస్థలను, జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత, సమగ్రత, కార్మికవర్గ ఐక్యతకు ముప్పుతెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన "మేడే" కర్తవ్యం.

- జి. కిషోర్ కుమార్, 9440905501

కార్మిక వర్గ ఐక్య పోరాటాలు వర్ధిల్లాలి

- మేడే స్ఫూర్తిని చాటేలా వాడవాడలా ఎర్రజెండాలు
- కార్మికవర్గ వ్యతిరేక బీజేపీ ఓడించే కర్తవ్యంతో ముందుకు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కార్మిక వర్గ ఐక్య పోరాటాలు వర్ధిల్లాలి. శ్రామిక జనం ఒక్కటై నినదించాలి. శ్రమశక్తుల్ని దోపిడి చేసే సామ్రాజ్యవాదం నశించాలి. కార్మిక వర్గ వ్యతిరేకి బీజేపీని ఓడించే కర్తవ్యంతో ముందుకు సాగేలా మేడే స్ఫూర్తిని చాటుతూ వాడ వాడనా ఎర్రజెండాల్ని ఎగరేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. మేడే సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురష్కరించుకుని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సంఘటిత, అసంఘటిత రంగంలో న్న లక్షలాది మంది కార్మికులు మేడే వేడుకల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరు, ఆర్‌సీపురం, పాశమైలారం, బొంతపల్లి, గుమ్మడిదల, ఐడీఎబొల్లారం, హత్నూర, సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట, పుల్కల్, జహీరాబాద్ వంటి ప్రాం తాల్లోనూ సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నామన్నారు. అదే విధంగా గ్రామాలు, మండల కేంద్రాల్లోనూ హమాలీ, అంగన్వాడీ, ఆశాలు, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున మేడే ఉత్సవాల్లో పాల్గొననున్నారని తెలిపారు. మేడే రోజున జెండా విష్కరణలు, ర్యాలీలు, సభలు నిర్వహిస్తున్నామన్నారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాల్ని కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాలు, హక్కుల్ని రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చేందుకు పూనుకున్నారన్నారు. లేబర్‌కోడ్‌ల ప్రమాదాన్ని సీఐటీయూ ముందే హెచ్చరించి కార్మికుల్ని సమీకరించి పోరాడిందన్నారు. కార్మిక వర్గంపై కత్తులు దూసేలా బీజేపీ వ్యవహారిస్తుందన్నారు. కంపెనీ, పారిశ్రామిక యాజమాన్యాల ప్రయోజనాలు తప్ప కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాల సవరణ అంశాన్ని ప్రభుత్వాలు నిర్లక్షం చేస్తూ వచ్చాయన్నారు. కనీస వేతనాల విషయంలో యాజమాన్యాల ప్రయోజనాలు తప్ప కార్మికుల స్థితి గతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోనే అనేక రంగాల కార్మికులు జీతభత్యాల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీలు, మన్సిపల్, గ్రామ పంచాయతీ వర్కర్లు, విద్య, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నా పర్మినెంట్‌కు నోచుకోవడంలేదన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే పాలకులు పర్మినెంట్ చేస్తామని నమ్మబలికి ఓట్లేసుకున్న తర్వాత ఆ విషయాన్ని విస్మరిస్తూ వచ్చాయన్నారు. పబ్లిక్ సెక్టార్‌ను ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు అమ్ముతున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టిందన్నారు. బీహెచ్‌ఈఎల్, బీడీఎల్ వంటి కీలక సంస్థల్ని సైతం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వచ్చింది. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, రైల్వేలను కూడా ప్రయివేట్ సంస్థలకు కట్టబెట్టిన ఫలితంగా లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయి ఉపాధికి దూరమయ్యారన్నారు. కార్మిక వర్గ వ్యతిరేక విధానాలు అనుసరిస్తు మరో పక్క కార్మికుల్ని మతం పేరిట విభజించి రాజకీయ లబ్ధిపొందేకు బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. లౌకిక విధానాన్ని తుంగలో తొక్కి మోడీ మత గురువుగా వ్యవహారిస్తున్నాడన్నారు. మతాన్ని, దేవున్ని రాజకీయాల్లోకి రాగి ప్రజలను భావోద్వేగాలకు గురి చేసి మళ్లీ అధికారంలోకి రావాలని బీజేపీ ఎత్తులు వేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలన పట్ల తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, కార్మిక చట్టాల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. మేడే స్ఫూర్తితో పోరాటాలు చేయాలన్నారు. రైతులు పోరాడి నల్ల చట్టాల్ని రద్దు చేయించారన్నారు. కార్మికులు కూడా రాబోయే కాలంలో సమరశీలంగా పోరాడి నాలుగు లేబర్‌కోడ్‌లు అమల్లోకి రాకుండా అడ్డుకోవడంలో భాగంగానే బీజేపీ ఓడించాలన్నారు. రాబోయే ఎన్నికలు ఎంతో కీలకమైనందున దేశ ప్రయోజనాల రిత్యా కార్మికులు, కర్షకులు, రైతులు, దళితులు, గిరిజనులు మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు.



మేడేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- సిద్దిపేట

మేడే జయప్రదం చేయండి. సిద్దిపేట జిల్లా బిల్డింగ్ ఇతర నిర్మాణ కార్మిక ట్రేడ్ యూనియన్. జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్ ఉద్దీన్. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్ ఉద్దీన్ అన్నారు. కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 1886. లో అమెరికాలోని చికాగో నగరం హై మార్కెట్లో 8 గంటల పని విధానం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి లక్షలాది మందితో నిరాశన వ్యక్తం చేసినప్పుడు మరణించారని తెలిపారు. ఆ రక్తం మడుగులో నిండి ఉన్న ఎర్ర చుక్కలతో తీసి వారి పోరాట సుత్తికి నిదర్శనం అని అందుకే ఎర్రజెండా. ప్రపంచవ్యాప్తంగా మేడే రోజున ఎగరవేసుకున్నారని అన్నారు. ఆ మహత్తరమైన పోరాటం తర్వాత. ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినాలు అమల్లోకి వచ్చిందన్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 8 గంటల చట్టాన్ని తన అధికారం మంద బలంతో కార్మిక చట్టాలు రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించిందని తెలిపారు ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో 10 12 16 గంటల వరకు కార్మికులతో నిరంతరంగా పని చేయించుకుంటూ వారితో వెట్టి చేయించుకుంటున్నారని తెలిపారు శ్రమకు తగ్గిన ఫలితం ఇవ్వకుండా కార్మిక వర్గాన్ని దోపిడీ గురి చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు వెంటనే 60 ఏళ్ల దాటిన కార్మికులకు 5000 రూపాయలు పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. ఏదైతే అరవై ఏళ్ల దాకా లేబర్ కార్డు వర్తిస్తుందో దాన్ని. పర్మినెంట్ గా చేయాలని చెప్పడం జరిగింది.






మేడే శుభాకాంక్షలు
గౌరవ అధ్యక్షులు: రేవంత్ కుమార్
అధ్యక్షులు: అంగడి చంద్రం
ఉపాధ్యక్షులు: ఆకుబత్తిని శంకర్ నరహరి
సెక్రటరీ: బత్తిని యాదగిరి
జనరల్ సెక్రటరీ: కూరపాటి మహేష్
కోశాధికారి: మండోజు ప్రవీణ్ కుమార్
కమిటి సభ్యులు
కూర లింగా రెడ్డి, బిట్ల సురేందర్
దావత్ రామచంద్రం, అరిగె బాల్ రాజు, దాసరి హరీష్
గందే వెంకటేశం, చిప్ప రాజు
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు, శ్రేయోభిలాషులకు, హార్దిక శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ & వర్కర్స్ యూనియన్
Regd No. C/TU/501/2021
మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY 1st MAY
MAY DAY
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, పారిశ్రామిక కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు హార్దిక శుభాకాంక్షలు
బండ్ల స్వామి
RBL కార్మిక నాయకులు
సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు.
గజ్వేల్, సిద్దిపేట జిల్లా
మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY 1st MAY
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, పారిశ్రామిక కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు హార్దిక శుభాకాంక్షలు
బి. నరేష్
PACS రెడ్డి పల్లి సీఈఓ.
పిఎసిఎస్ సిబ్బంది
మేకల పరమేష్
PACS రెడ్డి పల్లి చైర్మన్.
చేగుంట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు.
మం॥ చేగుంట, మెదక్ జిల్లా
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
కాశెట్టి అంజయ్య పార్టీ సీనియర్ సభ్యులు
దర్శనం మల్లయ్య పార్టీ సీనియర్ సభ్యులు
శెట్టి కిష్టయ్య పార్టీ సీనియర్ సభ్యులు
కొక్కొండ మల్లేశం పార్టీ సభ్యులు
బొప్పనపల్లి ఎల్లయ్య పార్టీ సభ్యులు
శనిగరం కిష్టయ్య పార్టీ సభ్యులు
శనిగరం శ్రీనివాస్ పార్టీ సభ్యులు
చుంచు పంచాక్షర్ పార్టీ సభ్యులు
దర్శనం రమేష్
శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు
సిపిఎం గుర్జకుంట గ్రామ శాఖ, మం॥ చేర్యాల, సిద్దిపేట జిల్లా.
మే డే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
ఆముదాల రంజిత్ రెడ్డి
ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు - సిద్దిపేట జిల్లా
MAY DAY
మే డే శుభాకాంక్షలు
➤ తల్లి పాల వారోత్సవాలు నిర్వహించడము.
➤ గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడము.
➤ బాల బాలికలకు రక్త హీనత లేకుండా బోజన సౌకర్యము కల్పించడము.
➤ ప్రీ ఎడ్యుకేషన్ అంద జేయడము.
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, ఉద్యోగులకు, శ్రామికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
తులసి
అంగన్వాడి సూపర్వైజర్
మం॥ కోహీర్, సంగారెడ్డి జిల్లా
మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, ఉద్యోగులకు, శ్రామికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY 1st MAY
భవణ నిర్మాణ కార్మికుల సంఘం
బెజ్జంకి, సిద్దిపేట జిల్లా
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
ఐరేని భూపతి రెడ్డి
సహాయ కార్యదర్శి - చిన్న కోడూరు మండలం
తెలంగాణ రైతు సంఘం.
చల్లారపు తిరుపతి రెడ్డి
సిద్దిపేట జిల్లా అధ్యక్షులు
తెలంగాణ రైతు సంఘం
మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY 1st MAY
నాలేకల్ మండల కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
నిశిక
మారుతి యాదవ్
మాజీ సర్పంచ్ - గ్రా॥ మర్రి
మం॥ న్యాల్‌కల్, సంగారెడ్డి
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్
సీఐటీయూ దుబ్బాక పట్టణ & మండల కమిటీలు
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి...
ప్రజ్ఞాపూర్, సిద్దిపేట జిల్లా
మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, పారిశ్రామిక కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు హార్దిక శుభాకాంక్షలు
దరిపల్లి చంద్రం
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు.
టిపిసిసి సభ్యులు
సిద్దిపేట జిల్లా.
మేడే శుభాకాంక్షలు
తొగుట మండల కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
లింగంపేట శివకోటి
జూనియర్ లైన్ మెన్
గ్రా॥ వెంకట్రావు పేట, మం॥ తొగుట
సిద్దిపేట జిల్లా
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
A. కిరణ్
TMSRU జిల్లా
ప్రదాన కార్యదర్శి, సిద్దిపేట
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి... గజ్వేల్, సిద్దిపేట జిల్లా
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, శ్రామిక ప్రజానికానికి, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
CITU నారాయణఖేడ్ మండలం, సంగారెడ్డి జిల్లా
మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY 1st MAY
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, శ్రామిక ప్రజానికానికి, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
విప్లవాభివందనాలతో...
CPM వెలికట్ట గ్రామ కమిటి - మం॥ కొండపాక
సిద్దిపేట జిల్లా
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, శ్రామిక ప్రజానికానికి అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
CPM PARTY KONDAPAKA MONDALA COMMITTEE
Siddipet District.
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా, రాయపోల్ మండల కార్మికులు, కర్షకులు, శ్రామికులు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే శుభాకాంక్షలు
బి. జయేందర్ రెడి
విలేజ్ బస్ ఆఫీసర్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో, రాయపోల్
సిద్దిపేట జిల్లా.
మేడే శుభాకాంక్షలు
సిద్దిపేట జిల్లా కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
విప్లవాభివందనాలతో...
CITU కొండపాక మండల కమిటి - సిద్దిపేట జిల్లా
మేడే శుభాకాంక్షలు
మునిపల్లి మండల కార్మిక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకాంక్షలు
డి. కుమార్
వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా సహాయ కార్యదర్శి
మం॥ మునిపల్లి, సంగారెడ్డి జిల్లా
మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY 1st MAY
చేగుంట మండల ప్రజలకు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక లోకానికి, పారిశ్రామిక కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు హార్దిక శుభాకాంక్షలు
సోమ వెంకటేష్
హమాలి మాజీ సంఘం అధ్యక్షులు.
సిఐటియు అనుబంధ సంస్థ
చేగుంట పట్టణం, మెదక్ జిల్లా.

నవతెలంగాణ

c m y k









మతోన్మాదం దేశానికి ప్రమాదం

- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం
- 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి
- కార్మికవర్గ వ్యతిరేకి బీజేపీకి ఓటేయొద్దు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు, మతోన్మాద ధోరణీ దేశానికి పెను ప్రమాదకరమని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించేందుకు కార్మికులు సిద్ధం కావాలని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీ.మల్లేశం పిలుపు నిచ్చారు. 138వ మేడే దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌ల తేవాలని చూసిన బీజేపీకి కార్మికులు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మతం, కులం, ప్రాంతం, భాష పేరిట మనుషుల్ని, కార్మికుల్ని విభజించి రాజకీయంగా బీజేపీ లబ్దిపొందాలని చూస్తుందన్నారు. లేబర్‌కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మిక వర్గానికి పెను ప్రమాదం తప్పదన్నారు. దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంతో కీలకమన్నారు. దేశ వ్యాప్తంగా సీఐటీయూ కార్మికులు, కర్షకులు, రైతుల్ని ఐక్యం చేసి పోరాడుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పదేళ్లు పాలన చేసిన బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే కనీస హక్కుల్లేకుండా పోతాయన్నారు. బ్రిటీషోళ్ల కాలంలోనే పోరాడి సాధించుకున్న హక్కుల్ని బీజేపీ లేకుండా చేస్తుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రమాదముందన్నారు. అదే జరిగితే కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం తప్పదన్నారు. అందుకే కార్మికులు చైతన్యవంతంగా ఆలోచించి మేడే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. దేశంలో కార్మికులు పోరాడిన ఫలితంగా అనేక కార్మిక చట్టాలు, హక్కులు కల్పించబడ్డాయన్నారు. అలాంటి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చారని తెలిపారు. వీటి ద్వారా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగిస్తూ పని భారం పెంచుతున్నారని పేర్కొన్నారు. యూనియన్లు పెట్టుకునేందుకు వీల్లేకుండా కంపెనీల యజమానులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే చట్టబద్ధ ఆదేశాలను కూడా కేంద్రం తుంగలో తొక్కిందన్నారు. కేంద్రం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో కాంట్రాక్టు కార్మికులతో వెట్టి చేయించుకునే పద్ధతి కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో వలస కార్మికులు రోజు రోజుకు పెరుగుతున్నారన్నారు. వారికి ఉద్యోగ భద్రత లేకపోవడమే కాకుండా కనీస సదుపాయాలు కూడా కల్పించడంలేదన్నారు. నైపుణ్యం లేని వాళ్లను తక్కువ వేతనాలకు పెట్టుకుంటున్న యాజమాన్యాలు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగినా గాయాల పాలైనా కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. పాశమైలారం, బొల్లారం, జహీరాబాద్, సంగారెడ్డి, కొండాపూర్, పటాన్‌చెరు, గుమ్మడిదల వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో వలస కార్మికులకు కనీస సదుపాయాల కల్పించే పరిస్థితి లేదన్నారు. వారంతా వాలస కార్మికులు కావడమే కాకుండా అసంఘటితంగా ఉండడం వల్ల వారితో వెట్టి చేయించుకుంటున్న పరిస్థితి కొనసాగుతుందన్నారు. సీఐటీయూ నాయకత్వం బలంగా ఉన్న చోట మెరుగైన వేతన ఒప్పందాలు చేస్తుందన్నారు. కార్మిక వర్గం పక్షాన నిబద్ధతతో పనిచేస్తున్నందున సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అత్యధిక కంపెనీల్లో సీఐటీయూ జెండా విజయబావుటా ఎగరవేస్తుందన్నారు. మహేంద్ర మహేంద్ర, తోషిబా, కిర్బీ, సీబీఎల్, శాండ్విక్, టీఐడీయూసీతో పాటు ఇతర అనేక కంపెనీల్లో మెరుగైన వేతన ఒప్పందాలు అమలుతున్నాయన్నారు. కార్మికుల వేతన సమస్యలతో పాటు ఇతర సదుపాయాలు, హక్కులు, సమస్యల కోసం సీఐటీయూ సమరశీలంగా కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. మేడే అంటే పండగ కాదని, లక్షలాది మంది కార్మికుల త్యాగం, పోరాట స్ఫూర్తి అని అన్నారు. అమర వీరుల పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు సాగించాల్సి ఉంటుందన్నారు. కార్మిక వర్గంతో కర్షకులు, శ్రామికులు, రైతులు, మహిళలు, సామాజిక తరగతులు సైతం ఐక్యంగా ఉద్యమించి మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని, ధరల్ని నియంత్రిస్తామని, నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, రైతుల ఆదాయం రెండింతలు చేస్తామని గొప్పలు చెప్పిన మోడీ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాల్ని ఎండగట్టేందుకు సామాజిక న్యాయం కోసం జమిలీ పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పారిశ్రామిక కేంద్రాల్లో మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించడమంటే రాబోయే కాలంలో సమరశీల పోరాటాలకు పునరంకితం కావడమే అన్నారు.

మేడే పోరాట స్ఫూర్తి

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే అంటే పోరాట స్ఫూర్తి అని, ఆ పోరాట ఫలితంగానే ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నామని మెడికల్ హెల్త్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి అన్నారు.





శ్రమ దోపిడికి గురవుతున్న మహిళలు

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ముందుగా శ్రామిక మహిళా వర్గానికి మే డే శుభాకాంక్షలు.138 సంవత్సరాలకు మునుపు అమెరికాలో కరగారాల్లో పని చేసే మహిళలు ఎదుర్కొనే సమస్యలనే నేడు శ్రామిక మహిళా రంగం దేశం లో ఎదుర్కొంటున్నది. 1886 కి ముందు కర్మాగారాల్లో పనిచేసే కార్మికులు పని ఒత్తిడి , ఎక్కువ పని గంటలు కష్టపడి పని చేయడం,కనీస వేతనం,సమాన పనికి సమాన వేతనం లేక ఆరోజుల్లో ఎదుర్కొన్న దుర్భర పరిస్థితులు నేటికీ కొనసాగుతున్నాయి.మహిళలు యంత్రాల మీద పని చేయాలంటే తమ వైవాహిక జీతాన్ని ఒదులుకుని పనిచేయాలని ఆరోజుల్లో యాజమాన్యాలు సూచించేవి..అంటే పెళ్ళి ,పిల్లలు పుడితే తను చేస్తున్న పనిలో గ్యాప్ (సెలవులు ఉండవు కాబట్టి) చేస్తున్న పని భద్రత లేక ఉపాధి కోల్పోవలసి వస్తుందనీ వైవాహిక జీవితాన్ని వదులుకున్నారు. తర్వాత కార్మిక వర్గం ఐక్య పోరాటాల ఫలితంగా కొన్ని హక్కులు సాధించుకున్న ప్రస్తుత పాలకులు తొక్కిపెడుతున్నారు. 16 గంటల పని గంటలను 8.00 గంటల పనిని సాధించుకున్న మళ్ళీ కేంద్ర బీజేపీ ప్రభుత్వము మళ్ళీ 12 గంటల పనిని నిర్ణ ఇస్తూ చట్టం చేసింది.

పథకాలలో పని చేస్తున్న అంగన్వాడీ ,ఆశా,మధ్యాహ్న భోజనం కార్మికులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఐకెపి వివో ఏలు,పశుమిత్ర,2 వ ఏ ఎన్ ఎం లు ,కాంట్రాక్టు లెక్చరర్లు,పారిశుద్ధ్య కార్మికులలో పని చేసే మహిళలు, ఆర్టీసీ మహిళా కార్మికులు వీరందరికీ నేటికీ కనీస వేతనం లేదు.పని భద్రత లేదు.పీ ఎఫ్, ఈ యస్ ఐ ,గ్రద్యువిటి అమలు లేదు. పేరుకు మాత్రమే ప్రభుత్వ పతాకాలు తప్ప సరిపడ బడ్జెట్ కేటాయింపులు లేవు .ఐసీడీఎస్ ఏర్పడి 49 సంవత్సరాలు గడుస్తున్నా , అప్పటి నుండి పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను నేటికీ పర్మినెంట్ చేయలేదు.వారిని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించలేదు.కనీస వేతనం లేదు. పక్క భవనాలు,మౌలిక సదుపాయాలు లేవు.ప్రీ స్కూల్ పిల్లలకు ,గర్భిణీ,బాలింతలకు పోషకాహారం,అంచించాలని, మాతా శిశు మరణాలు తగ్గించాలని ఈ పథకం 1976 అక్టోబర్ 2 న మహనీయుని జయంతి రోజు ప్రారంభమైన పథకం పాలకులు బడ్జెట్ కేటాయించకుండా లక్ష్యం ఎలా నెరవేతుంది? పై గా ఎప్పటి కప్పుడు తొలగించాలని పాలకుల దురాచాలోచనలు జరుగుతూనే ఉన్నాయి. ఐసీడీఎస్ ఏర్పడినప్పటి నుండి దేశం లో ,మాతృ మరణాలు తగ్గాయని,పోషకాహార స్థాయి పెరిగిందని ,ఐసీడీఎస్ అవసరం పెద్ద ప్రజలకు ఉందని కాగ్ నివేదిక చెప్పింది. ఒన్ లైన్ పని పేరుతో పని ఒత్తిడి చేస్తూ మానసిక ,భౌతికంగా అనారోగ్య సమస్యలను సృష్టిస్తున్నది.పని ఒత్తిడి వల్ల కొంత మంది రాజీనామాలు చేయడం జరుగుతుంది.అంగన్వాడీ ఐసీడీఎస్ పనులే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పనిని,సర్వేను అంగన్వాడీ ప్రభుత్వం చేయిస్తూ ప్రజలకు అందే సేవలు అందకుండా అంగన్వాడీ ఇతర పనులకు పురమైస్తున్నది. పైగా ఐసీడీఎస్ లో లోపాలు ఉన్నాయి అవసరం లేదని తొలగించే ప్రయత్నాలు పాలకులు చేస్తూనే ఉన్నారు.సీఐటీయూ సంఘం నిర్వహించే పోరాటాల ఫలితంగా ఐసీడీఎస్ ను కాపాడుకుంటూ,అంగన్వాడీ ఉద్యోగులకు ధైర్యాన్ని ఇస్తు ముందు పీఠన నిలబడింది సీఐటీయూ.

ఆశా రంగం లో పని చేసే ఆశాలు అందరూ మహిళలే.గత 20 సంవత్సరాలు గా పనిచేస్తున్న ప్రభుత్వాలు ఫిక్స్ వేతనం నిర్ణయించలేదు. పారితోషికం,ప్రోత్సాహకాల పేరుతో శ్రమ దోపిడి గడుస్తున్నారు.ప్రారంభంలో ఉన్న పని కంటే 10 రెట్లు పనిభారం ఎక్కువగా పెరుగుతున్నది .రోజురోజు కు సర్వేల పేరుతో తీవ్ర ఒత్తిడికి గురవుతారు.పని భద్రత లేదు .పనిలోకి తీసుకునే టప్పుడు చదువు తక్కువగా ఉన్న,రాకపోయినా తీసుకున్నారు.ఇప్పుడు ఒన్ లైన్ పని పేరుతో ఒత్తిడి చేసి తొలగిస్తున్నారు.పని చేస్తున్న వాళ్ళు అందరూ మహిళలు,రోజు గర్భిణీ,బాలింతలు ,పిల్లల కు ఆరోగ్య సూత్రాలు చెప్పే ఆశా వర్కర్స్ కి మాత్రం ఇవి వర్తించవు.మెటర్నిటీ సెలవులు ఉండవు.చిన్న పిల్లలు ఉన్న వదిలి రాత్రి,పగలు తేడా లేకుండా ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వదిలి ప్రజలకు సేవలు అందించాలి.ఆమెకు మాత్రం భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది.

మధ్యాహ్న భోజన పథకం:

మధ్యాహ్న భోజన పథకం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో స్కూల్ లో పిల్ల ల డ్రాపౌట్ తగ్గించాల నే ఉద్యేషం తో ప్రవేశ పెట్టింది.దీంట్లో పనిచేసే వారంతా బడుగు,బలహీన వర్గాలకు,వెనక బడిన వర్గాలకు చెందిన మహిళలు,ఒంటరి, విడో మహిళలు ఎక్కువగా ఉంటారు.మొన్నటి వరకు వారికి జీతం 1000/ రూపాయలు మాత్రమే .పోరాటాల ఫలితంగా మరో రెండు వేలు పెరిగింది.అయిన అవి అంతట చెల్లించడం లేదు.సంవత్సరం పొడవునా మధ్యాహ్న భోజన కార్మికులు లక్షల కొద్దీ అప్పులు చేసి పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తే ప్రభుత్వాలు పిల్లలకు పెట్టే భోజన మెను బిల్లులు కోట్లల్లో ఉన్నాయి.కోడి గుడ్డు వర్కర్స్ కొని పెట్టాలి.బడ్జెట్ ఇవ్వరు.పైగా విద్యార్థులు తినే అన్నాన్ని %ఎస్.సి,ఎస్.టి%,మైనారిటీ కులాలుగా విభజించి బిల్లులు వేరు వేరు లెక్కలు వేస్తున్నది.

మధ్యాహ్న భోజన మహిళలకు ,పిల్లలకు ఇక్కడ ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా,వేతనాలు చెల్లించకుండా ,కనీస వేతనం నిర్ణయించకుండ అన్యాయం చేస్తున్నది.పెరుగుతున్న కూరగాయల ధరల భారం మధ్యాహ్న భోజన మహిళల పై ఎక్కువగా ప్రభావం ఉంటుంది. విద్యార్థుల మెనుకు అవసరం మైన ఆహర పదార్థాలు ప్రభుత్వమే పంపిణీ చేయాలి .

ఐకెపి వివో ఏల కు తక్కువ వేతనం చెల్లించి ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుంది.గ్రామ సమాఖ్య ల ద్వారా,సెర్ప్ లో ద్వారా నామ మాత్రపు వేతనం చెల్లిస్తున్నది.ఫీల్డ్ అసిస్టెంట్లు అంతే.పశు మిత్రలు అనేవారు పేరుకు మాత్రమే ప్రభుత్వము నియమించింది.వారు ఉన్నారనే విషయం ప్రభుత్వం మర్చిపోయింది.వారికి జీతం కానీ,గుర్తింపు కార్డు కానీ ఇతర ప్రభుత్వ సౌకర్యాలు కానీ లేవు.

ప్రభుత్వ పథకాలు ప్రజల కు ఉపయోగపడే విధంగా ,పెద కుటుంబాలకు సేవలు అందించేవిగా ఉన్నవారికి సరిపడ బడ్జెట్ కేటాయింపులు చేయకుండా,కనీస వేతనాలు చెల్లించకుండా , నిర్వీర్యం చేసేందుకు పాలకులు నిరంతరం కుట్రలు పన్నుతూనే ఉన్న వానికి దీటుగా చేస్తున్న పోరాటాల ద్వారా కొన్ని సార్లు విజయం సాధించిన,కొన్ని సార్లు హక్కులు కోల్పోతున్నాం.కాబట్టి 138 వ మే డే సందర్భంగా భవిష్యత్తులో శ్రామిక మహిళా రంగం లో ఐక్య ఉద్యమ బాటలో అందరం పోరాడాల్సిన అవసరం ఉంది.

పారిశ్రామిక రంగం లో పనీ చేసే మహిళలు పెరిగిపోతున్నారు.వీరికి కనీస వేతనం గానీ,పని భద్రత కానీ లేదు.

దేశం లో పెట్టుబడి దారుల యొక్క వస్తువులు వినిమయతత్వం పెరిగిన తర్వాత పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం తో సామాన్య కుటుంబంలో రోజు పుట గడవక చాలా మంది ఏదో ఒక పని చేసుకుని బతలనే నేపథ్యం తో శ్రామిక మహిళల సంఖ్య ఎక్కువగా పెరుగుతున్నది. కుటుంబ భారం మహిళల పై పడుతుంది.కుటుంబాలను పోసించుకోవాలనే ఆలోచనతో కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం కుటుంబానికి చేదోడు వాదోడుగా మహిళలు ఉంటున్నారు.

బిజెపి పాలనలో గత పదేళ్లలో దేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి.దేశానికి పతకాలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీపై ఫిర్యాదులు చేసినా, నిరసన తెలుపుతున్నా ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు ప్రధాని మోదీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడిన నిందితులకు అనుకూలంగా మాట్లాడుతున్నారు. దేశాన్ని రక్షించుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కీలకమైన ప్రజలకు అండగా నిలుస్తున్నది, పోరాడుతున్నది సీఐటీయూ .

మోడీ నేతృత్వంలోని బిజెపి పాలనలో

బిజెపి చెప్తున్న మహిళా భద్రత అనేది అబద్ధం. గత పదేళ్లలో భారతదేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి. నిందితుల్లో చాలా మంది బిజెపి వారే.. మహిళలపై దాడులు చేసేవారికి, మహిళలను చిత్రహింసలకు గురిచేసే వారికి రక్షణ కల్పించడమే బిజెపి వైఖరి. మణిపూర్‌లో మహిళలపై చోటుచేసుకున్న హింసను చూశాం. ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందక వారు ఇప్పటికీ శిబిరాల్లోనే తల దాచుకుంటున్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై మహిళా రెజ్లర్లు నిరసన తెలుపుతున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

మోడీ నియోజకవర్గమైన వారణాసిలో బిజెపి మహానగర్ ఐటీ సెల్ కన్వీనర్, అతని గ్యాంగ్ కలిసి ఓ ఐఐటీ విద్యార్థిని ఫొటోలు తీశారు. కేసు పెట్టకుండా ఫిర్యాదును వెనక్కి తీసుకోవాల్సిందిగా వారు ఆమెను ఒత్తిడి చేశారు. ఎట్టకేలకు విద్యార్థుల నిరసనలతో నిందితులను అరెస్టు చేశారు. హత్రాస్‌లో 19 ఏళ్ల దళిత యువతిపై నలుగురు అగ్రవర్ణాల వారు అత్యాచారానికి తెగబడడమేగాక, ఆమెను హత్య చేశారు. అయితే ఆ యువతి అబద్ధం చెప్పిందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నిందితులకు అనుకూలంగా మాట్లాడారు.

బిజెపి ప్రభుత్వంలో మహిళలకు న్యాయం జరుగుతుందన్న, రక్షణ లభిస్తుందన్న విశ్వాసం లేదు. వారు మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ, వారసత్వ ఆస్తి హక్కును సైతం నిరాకరిస్తారు.

మహిళల సమస్యలపై నిలబడేందుకు, అవసరమైన సహాయం అందించడానికి సీఐటీయూ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. గుజరాత్ మారణహోమ సమయంలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో గురించి అందరికీ తెలిసిందే. ఈ దారుణం జరిగాక నిందితులను పట్టుకునేందుకు ఎనిమిదేళ్ల పట్టింది. ఘటన జరిగిన రెండో రోజున బృందా కరత్, మరియం ధావలే బిల్కిస్ బానోను కలిశారు. కేసు విచారణకు అన్ని విధాలా సహకరిస్తానని తెలియజేశారు. అప్పటికి బిల్కిస్ బానోకు 21 ఏళ్ల. అయితే, నిందితులు 15 ఏళ్ళుగా జైల్లో ఉన్నారని, వారు 'సంస్కారీ బ్రాహ్మణులు' అని పేర్కొంటూ గుజరాత్ ప్రభుత్వం వారిని నిర్దోషులుగా విడుదల చేసింది. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోట మీద ప్రసంగిస్తూ బిజెపి పాలనలో మహిళలు సురక్షితంగా వున్నారని చెప్పుకున్నారు విధించా జరుగుతున్న ఇంట్లో గొడ సాక

మతం వారికి ఓట్లు రాబట్టే సాధనం. అంతేగాక, వారు చెప్తున్న అందరికీ న్యాయం అనేది ఒక హామీ మాత్రమే. మోడీ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో గుజరాత్‌లో అల్లర్లు జరిగాయి. ఆయన ప్రధానమంత్రిగా వున్న సమయంలో మణిపూర్‌లో మైనారిటీ మహిళలను నగ్నంగా వీధుల్లో ఊరేగించారు.ఇదే నేటికీ పాలకుల వివక్ష.

138 సంవత్సరాల తర్వాత కాలంలో కూడా ఎన్ని చట్టాలు ఉన్నహక్కులు ఉన్న ఏవీ మహిళలకు రక్షణ కల్పించడం లేదు.భారత లేదు.

భవిష్యత్తులో మహిళా రంగం హక్కుల సాధన కోసం మే డే స్ఫూర్తి తో అందరం ఐక్యం కావాలి..

కనికరం లేని అధికారులు





1

వీరిని ఎవరు పట్టించుకోవాలి

మనుషులుగా కాకుండా కూలీలుగా చూస్తున్న కాంట్రాక్టర్లు

నవ తెలంగాణ-సిద్దిపేట

పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుంచి పనుల కోసం వచ్చిన కూలీల పట్ల, స్థానిక కూలీల పట్ల కాంట్రాక్టర్లు, అధికారులు కనికరం లేకుండా ఉంటున్నారు. మధ్యవర్తుల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి పది నుంచి మొదలుకొని 50 మంది వరకు కూలీలను పట్టణంలోని కొంతమంది కాంట్రాక్టర్లు మాట్లాడుకొని తమ వద్ద పనిచేయించుకుంటున్నారు. బతుకుతెరువు కోసం వచ్చిన ఇతర రాష్ట్ర కూలీలు తమ కాంట్రాక్టర్ ఎక్కడ చెప్తే అక్కడ నివాసం ఉంటూ, ఆ ప్రాంతం నుంచి పని ప్రదేశానికి ట్రాక్టర్లు, లారీలు, చిన్న ఆటోలలో ప్రమాదకరమైన ప్రయాణాలు చేస్తూ వెళ్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలకు ఆ రాష్ట్రాల లేబర్ కార్డు కానీ, అక్కడ లేకుంటే పని ప్రదేశంలో ఆ రాష్ట్ర లేబర్ కార్డును ఇప్పించవలసిన బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్‌పై ఉంటుంది. కానీ కాంట్రాక్టర్ వీటిని పట్టించుకోవడం లేదు. ఎందుకంటే నెల నెల జీతాలు తీసుకుంటున్న అధికారులు కూడా వీరి గురించి ఎవరు ఆలోచించడం లేదు. దీంతో కాంట్రాక్టర్లు పని ప్రదేశాలలో ఏదైనా ప్రమాదాలు జరిగితే గుట్టు చప్పుడు కాకుండా వారి రాష్ట్రంలోకి తిరిగి బాధితులను కొంత అమౌంట్ ఇచ్చి పంపించేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పట్టణంలో అనేకం చోటు చేసుకున్న ఇంతవరకు వాటి గురించి చర్యలు తీసుకున్న అధికారులు కనబడటం లేదు.

ఏ అధికారి పట్టించుకోవాలి


ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలను లేబర్, పోలీసుల, రెవెన్యూ అధికారులా? ఏ అధికారి పట్టించుకోవాలని ప్రశ్న వస్తున్నది. రోడ్లమీదనే వాహనాలలో కిక్కిరిసి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలను తీసుకుపోతున్నా ఇప్పటివరకు కేసులు నమోదు కాలేదని తెలుస్తున్నది. ఆర్టిఏ, పోలీసు అధికారులు కిక్కిరిసిపోతున్న వాహనాలను ఆపి వారి పైన చర్యలు తీసుకున్నట్లు కనబడడం లేదు. వచ్చిన కూలీలకు లేబర్ కార్డు ఉందా లేదా అని లేబర్ అధికారులు తనిఖీ చేసినట్లు దాఖలాలు లేవు. పని ప్రదేశాలలో ప్రమాదాలు జరిగితే అధికారులు చర్యలు తీసుకున్నట్లు దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పని కోసం వచ్చిన వారికి సముచిత సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మానవతావాదులు కోరుతున్నారు.

కార్మిక వర్గానికి మేడే పండగ లాంటిది

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలు కార్మిక వర్గానికి పండుగ లాంటిదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి అన్నారు. మేడే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు, రైతులు, శ్రామిక జనం పెద్ద ఎత్తున మేడే ఉత్సవాలను జరుపుకుంటుందన్నారు. మేడే పోరాట స్ఫూర్తి శ్రామిక వర్గానికి ఎంతో ప్రేరణ ఇస్తుందన్నారు. లక్షలాది మంది కార్మికులు రక్తం దించిందిన ఫలితంగా 8 గంటల పనిదినం విధానం అమల్లోకి వచ్చిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మోడీ కాలరాస్తున్నాడన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం కొట్లాడి సాధించుకున్న హక్కుల్ని సైతం మోడీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చేందకు పూనుకున్నాడన్నారు. మోడీ పదేళ్ల పాలనలో కార్మిక వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తూ కార్పొరేట్ల దోపిడికి కాపాలా కాస్తున్నాడని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న అనేక చట్టాలు, హక్కులు లేకుండా చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాల్సిన అవసరముందన్నారు. దేశ వ్యాప్తంగా మోడీకి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, ఇతర వర్గాలు పెద్దఎత్తున స్పదింస్తూ ఓటింగ్ రూపంలో నిరసన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీని ఓడించడం ద్వారానే కార్మికులకు మేలు చేకూరుతుందన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడడం ద్వారానే వేతనాలు సాధించుకోవచ్చాన్నారు. పారిశ్రామిక కార్మికుల సంక్షేమం కోసం ఉన్న చట్టాల్ని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం నిర్లక్షంగా వ్యవహారిస్తున్నాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా కార్మికులు సంఘటితంగా పోరాడాలన్నారు. మేడే ఉత్సవాల సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.





శ్రామిక శక్తి 'విజయిభవ'..

కార్మికుల పోరాటాలకు స్ఫూర్తి దినోత్సవం

నవతెలంగాణ-బెజ్జంకి

శ్రామిక శక్తిని మించిన ఆస్తి లేదు. శ్రామికుల భాగస్వామ్యం లేని అభివృద్ధి లేదు.రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోధాలను అభివృద్ధి మెట్లుగా మలిచే కార్మిక శక్తికి వందనం. మే డే.. కార్మికుల ఆకాంక్షలు నెరవేరిన రోజు. దశాబ్దాలుగా పనిలో వేళల్లేకుండా గొడ్డు చాకిరీ చేసిన కార్మికులకు విముక్తి పొంది ఎనిమిది గంటల పని సమయాన్ని సాధించుకున్న బృహత్తరమైన రోజు. పెట్టుబడిదారి వ్యవస్థపై నిరసనలు చేపట్టి కార్మికులు విజయబావుటా ఎగురవేసి పండుగను జరుపుకునే దినోత్సవం మేడే. కార్మికవర్గ విముక్తికి అవసరమైన సైద్ధాంతిక ఎజెండాను ఒడిసిపట్టి ఇచ్చింది మేడే. కార్మికవర్గం తన హక్కుల కోసమే కాదు, అస్తిత్వాన్ని నిర్దేశించుకోవడం కోసం జరిపిన దీర్ఘకాల పోరాటాల ఫలితమే మేడే. ఆ క్రమంలో నిర్వహించిన త్యాగపూరిత ఉద్యమాలు, పోరాటాల నుండి ఆవిర్భవించిందే ఎర్రజెండా.

దేశంలో కుల, మత, జాతి దురహంకార ధోరణులు పెరుగుతూ కార్మికవర్గ ఐక్యతకు, విశాల కార్మికుల ఉద్యమ ప్రయోజనాలకు నేడు అత్యంత ప్రమాదకరంగా మారాయి. పాలకలు తన రాజకీయ, సామాజిక, సాంస్కృతిక ప్రయోజనాల కోసం కార్మిక వర్గంలో కుల, మత, విద్వేషాలను, జాతీయోన్మాదాన్ని రెచ్చగొడుతూ చీలికలు సృష్టిస్తున్నాయి. తమ సమస్యలకు మూలాలను వర్గ దోపిడీలో ఉందని కార్మికులు గుర్తించకుండా పోరాట చైతన్యాన్ని, ప్రతిఘటనా స్వభావం పెరగకుండా నియంత్రిస్తున్నాయి. ప్రత్యామ్నాయ భావజాలం కలిగిన సంఘాలలో కార్మిక వర్గం సంఘటితం కావడం గిట్టడం లేదు. కార్మికులు, శ్రామిక ప్రజలు మెరుగైన జీవన పరిస్థితులు, హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలన్న విషయాన్ని అంగీకరించడం లేదు. కార్మిక వర్గంలో ఉన్న సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ భావాలను తొలగిస్తున్నాయి. ప్రత్యామ్నాయ భావజాలం కలిగిన అభ్యుదయ, ప్రగతిశీల శక్తులపై, మైనారిటీ, దళిత, సామాజిక వర్గాలపైన జాతి దురహంకారంతో దాడులకు పాల్పడుతూ కుల, మతోన్మాద చర్యలకు అడ్డు అదుపు లేకుండా సాగిస్తున్నాయి. కార్మికలోకం మేడే స్ఫూర్తిని గుండెల్లో నింపుకుని తమ హక్కులను కాపాడుకోవడం కోసం ప్రభుత్వాలపై పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పోరాట స్ఫూర్తి మేడే..



కార్మికులపై ప్రభుత్వాలు నిరంకుశ వైఖరి అనుసరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో కార్మికుల తమ జీవనం సాగించడం భారంగా నెలకొనే పరిస్థితులు ఎదురవుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. పంచాయతీ కార్మికులతో ప్రభుత్వాలూ పనులు చేయించుకుని సరైన సమయంలో కనీస వేతనాలందించడం లేదు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన అవసరముంది. తమ హక్కుల కోసం నిరంతర పోరాటాలకు స్ఫూర్తినిచ్చింది మేడే.

-బోనగిరి లక్ష్మన్,జీపీ కార్మిక సంఘం,బెజ్జంకి.

మేడే స్ఫూర్తితో పోరాడాలి



రాష్ట్రంలో కార్మిక లోకం తల్లడిల్లి పోతుంది. కార్మికులకు ప్రమాద బీమా ఇవ్వలేని పరిస్థితిలో నేడు ప్రభుత్వాలున్నాయి. కార్మిక,శ్రామిక లోకానికి మేలు చేసే ఏ పోరాటానికైనా కార్మిక లోకమంతా ఒక్కతాటిపైకి వచ్చి ప్రభుత్వాల తిరోగమన విధానాలపై మేడే స్ఫూర్తితో పోరాడాలి. శ్రామిక, కార్మిక సోదరులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు.

-బోనగిరి అంతయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం, బెజ్జంకి









మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచంలో సంపదను సృష్టిస్తుంది ఒకరు పరిశ్రమలో పనిచేసే కార్మికుడైతే మరోకరు పొలంలో పనిచేస్తున్న రైతు. వీళ్ళిద్దరూ లేకుంటే సంపద సృష్టి లేదు. అలాంటి సంపదను సృష్టిస్తున్న కార్మికునికి, రైతుకు నేడు దక్కుతున్నది ఏమీ లేదు. అందుకే కార్ల్ మార్క్స్ పోరాడితే పోయేదేమీ లేదు బానిస అంకెలు తప్పవని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మే డే స్ఫూర్తి తో పోరాడి కార్మికుల హక్కులను కాపాడుకుందాం. రైతుల పంటలకు గిట్టుబాటు ధరను ఇచ్చే విధంగా పోరాడుదాం.రైతు ఆత్మహత్యల్ని నివారిద్దాం.హక్కులు సాధించుకుందాం. 1885 మే 1న చికాగో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం,హక్కుల కోసం పోరాటం చేసి రక్తం చిందించారు. శ్రమజీవుల రక్తంలో నుండి ఎర్రజెండా ఆవిర్భవించింది .

1917లో మొట్టమొదటిసారి ఎర్రజెండా రష్యాలో అధికారంలోకి వచ్చింది. రష్యాలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదటిసారి 8 గంటల పని దినం అమలు చేయడం జరిగింది. అప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు కట్టు బానిసలుగా 12 గంటలు, 16 గంటలు ,18 గంటలు పని చేసేవారు. సూర్యుడు ఎలా ఉంటాడో తెలియని పని గంటలు ఆ రోజు ఉండేటివి. ఇట్లాంటి బానిస బతుకుల నుంచి విముక్తి కల్పించింది ఎర్రజెండా. కార్మికులకు కనీస వేతనాలు ,రక్షణ చట్టాలు, ఈఎస్ఐ,పీఎఫ్,చట్ట పరమైన సౌకర్యాలు వచ్చాయి. ప్రభుత్వ రంగం ఏర్పడ్డది. ఉద్యోగాలు కల్పించబడ్డాయి. భూములు పంచబడ్డాయి. అందరికీ విద్యా, వైద్యం ఉచితంగా ప్రభుత్వం అందించింది. అనేక రకాల ఇలాంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. పెట్టుబడిదారి విధానం కార్మికులు రైతులు కష్టజీవులు దోపిడీ చేయడం కోసం సోషలిస్టు వ్యవస్థనే కుప్పకూలిచారు.



1989లో రష్యా లో సోషలిజం పోయిన తర్వాత పెట్టుబడిదారీ విధానం ప్రపంచవ్యాప్తంగా ఊపందుకొని దోపిడీని పెద్ద ఎత్తున పెంచు కున్నారు . మన భారతదేశంలో కూడా నూతన ఆర్థిక విధానాలను 1990లో ప్రారంభమై ప్రజల్ని కష్టజీవిని దోపిడీ పెద్ద ఎత్తున చేశాయి.ప్రభుత్వ రంగ సంస్థల ను నిర్వీర్యం చేశారు. ఆ తర్వాతనే మనదేశంలో ప్రైవేట్,కాంట్రాక్టు వ్యవస్థ కూడా పెద్ద ఎత్తున పెరిగింది. అప్పటివరకు పర్మినెంట్ కార్మికులకు ఇస్తున్న సౌకర్యాలు ఏవి కూడా కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వకుండా యాజమాన్యాలు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తూ కోట్ల రూపాయల లాభాలు అర్జించారు. పరిశ్రమల ఉత్పత్తిలో పర్మనెంట్ కార్మికుల కన్నా కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యని పెద్ద ఎత్తున పెరుగుతున్నది . ఒక కంపెనీ లో కాంటాక్ట్ కార్మికుల 800 పనిచేస్తే పర్మనెంట్ కార్మికులు 80 మాత్రమే ఉంటున్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఎక్కడా చూసినా యూనిఫామ్, షఉస్, సేఫ్టీ, ఈఎస్ఐ, పిఎఫ్, చట్టపరమైన ఎలాంటి సౌకర్యాలు దక్కడం లేదు. కాంట్రాక్ట్ కార్మికులను ఎంగేజ్ చేసి కొన్ని వేల కోట్ల రూపాయల్ని యాజమాన్యాలు లాభం సంపాది స్తున్నారు . నేడున్న ప్రభుత్వాలు,పాలకవర్గాలు వాటిని ప్రశ్నించడం లేదు. కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చేసి కార్మికులను పీల్చి పిప్పి చే స్తున్నారు . ఇది చాలా దుర్మార్గం అన్యాయం. సంగారెడ్డి జిల్లాలో 1300 పైగా పరిశ్రమలు ఉంటే అత్యధిక పరిశ్రమలు కాంట్రాక్ట్ కార్మికులతోనే నడుస్తున్నాయి. అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా ఎవరు అడిగే నాధుడే లేదు .కాంట్రాక్ట్ కార్మికుల ప్రాణాలకు విలువే లేకుండా పోతుంది. బానిస యుగంలో బతికిన బతుకులాగా వీళ్ళ బతుకులు ఉన్నాయి. మరోవైపు దేశానికి అన్నం పెడుతున్న రైతుకు గిట్టుబాటు ధర తగ్గడం లేదు. ఎరువులు, విత్తనాల ధరలు పెట్టుబడి లాగోడీలు పెరిగి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గత పది సంవత్సరాల కాలంలో మూడున్నర లక్షల మంది రైతులు ఆత్మహత్యలు జరిగాయి. అంటే రైతుల గురించి ఈ ప్రభుత్వం ఏం ఆలోచిస్తుందో అర్థం అవుతోంది.దేశాని కి అన్నం పెడుతున్న రైతుకు నేడు సున్నం పెట్టాలని చూస్తున్నారు. సంపద సృష్టిస్తున్న వారికి ధరలు తగ్గించి సబ్సిడీలు ఇచ్చి సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఉన్నది. దోచుకుంటున్న బడా కార్పొరేట్ కంపెనీలకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు రాయితీలు (సబ్సిడీ) ప్రభుత్వం కల్పిస్తున్నది. కార్మికులు ప్రజలపై మరిన్ని భారాలు వేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కార్మిక వర్గం రైతాంగం ఉన్నారు. కార్మికులు కష్టజీవులు రైతులు నిరుద్యోగు లు పేదలు మే డే స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటం చేయాలి.

మాజీ మంత్రికి గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు మే 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు కి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను ఆయన ఇంటిలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందించి తప్పకుండా వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, గజ్వెల్ ప్రేజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్.రాజమౌళి గుప్తా, ఉత్సవ కమిటీ సభ్యులు కళ్యాణ్ కర నర్సింగ రావు, బాలకుమార్ సుంకరి తదితరులు ఉన్నారు.

రూ, 100 కోట్లతో ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి విజయం సాధించిన తర్వాత రూ 100 కోట్లతో ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేసి పేదలను ఆదుకుంటారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మంగళవారం రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మే 13 లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రామ్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు.. ఊరూరా ఎర్ర జెండా పండగ

- మేడే ఉత్సవాలకు సిద్ధమైన వామపక్ష, కార్మిక సంఘాలు
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మేడే ఉత్సవాలు
- మూడు జిల్లాల్లోనూ భారీ ర్యాలీలు, సభలు
- మేడే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలు:జి.సాయిలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జరుపుకునేందుకు ఊరూవాడన శ్రామికులు, కర్షకులు, కార్మికులు సన్నద్ధమయ్యారు. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, రైతు, మహిళా, కూలీ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు మేడే ఉత్సవాలను నిర్వహించనున్నాయి. అంతర్జాయంగా జరుపుకునే కార్మిక దినోత్సవాన్ని పురష్కరించుకుని శ్రమజీవులందరూ మేడే కార్యక్రమాన్ని జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పారిశ్రామిక వాడలు, కార్మిక, ఉద్యోగ, వ్యవసాయ, రైతు సంఘాల కార్యాలయాలు, సంఘం దిమ్మెల వద్ద జెండాలు, తోరణాలు కట్టి ముస్తాబు చేశారు.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా జరుపుకునేందుకు వామపక్ష పార్టీలతో పాటు వివిద ట్రేడ్ యూనియన్లు ఏర్పాట్లు చేశాయి. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పటాన్‌చెరు, బొల్లారం, పాశమైలారం, గుమ్మడిదల, జిన్నారం, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్, పుల్కల్, హత్నూర వంటి ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల్లో మేడే ఉత్సవాలను జరుకుంటున్నారు. ఆయా కంపెనీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఎగరేసేందుకు ఏర్పాట్లు చేశారు. తోషిభా, కిర్బీ, మహింద్రా మహింద్రా, ఎంఆర్ఎఫ్, సీబీఎల్, యూబీ, క్రౌన్, టీఐడీయూసీ యూబీ వంటి కంపెనీల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మెదక్ జిల్లాలోని రామయంపేట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరబాద్, కౌడిపల్లి, మెదక్, సిద్దిపేట గజ్వేల్, ములుగు, మర్కుక్ వంటి ప్రాంతాల్లోనూ వివిధ పరిశ్రమల్లో మేడే వారోత్సవాలు జరుపుకుంటున్నారు. పారిశ్రామిక వాడల్లోనే కాకుండా హమాలీ, ఆశా, అంగన్‌వాడీ, బీడీ, భవన నిర్మాణ, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, ఉద్యోగులు మేడే వేడుకలు నిర్వహించనున్నారు. ఆర్టీసీ, రైల్వే, బ్యాంకింగ్, ఎల్ఐసీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం మేడే ఉత్సవాలు జరుపుకుంటున్నారు. వ్యవసాయ కార్మికులు, రైతులు, వృత్తిదార సంఘాలు కూడా మేడే జరుపుతున్నారు.సీఐటీయూ, ఎఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఎర్రజెండాలు ఎగరవేస్తాయి. ఆయా కేంద్రాల్లో కార్మికులు భారీ ర్యాలీలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాలు జరిపి మేడే సందేశాన్ని ఇస్తారు. సీపీఐఎం కేవల్ కిషన్ భవన్, సుందరయ్య భవన్‌తో పాటు సీపీఐ ఇతర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే జరుపుకునేందుకు పార్టీ కార్యాలయాలను ఎర్రజెండాలు, తోరణలు కట్టి ముస్తాబు చేశారు. వామపక్షాలతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ పార్టీలతో పాటు అనుబంధ సంఘాలు, ట్రేడ్ యూనియన్లుగా ఉన్న ఐఎన్‌టీయూసీ, బీఆర్ఎస్‌కేవీ, టీఎన్‌టీయూసీ సంఘాలు కూడా మేడే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాయి.

మేడే సభలు, ర్యాలీలు

మేడే సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, సభలు నిర్వహించనున్నారు. ట్రేడ్ యూనియన్లలో బలంగా ఉన్న సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల్లో మేడే సభలు జరుపనున్నారు. పటాన్‌చెరు, జహీరాబాద్, బొల్లారం, సంగారెడ్డి, ఆందోల్ కేంద్రాల్లో మేడే సభలు జరపనున్నారు. సంగారెడ్డి పట్టణంలో మేడే సందర్భంగా భారీ ర్యాలీ, బహిరంగ సభను స్థానిక పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్నారు. మేడే సభలకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేశం పాల్గొని ప్రసంగించనున్నారు. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ మెదక్, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట కేంద్రాల్లో మేడే ఉత్సవాల్లో భాగంగా ర్యాలీలు, సభలు జరుపనున్నారు. యూనియన్లు, సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఎగురవేసిన తర్వాత కార్మికులందరూ ఆయా కేంద్రాల్లో జరిగే ర్యాలీలు, సభల్లో పాల్గొంటారు.





మేడే స్ఫూర్తితో పోరాటాలు: జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలి. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు ఐక్యంగా పోరాడితే కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగం. మేడేను త్యాగాలకు గుర్తుగా ప్రత్యామ్నాయ సంస్కృతి కోసం మేడే వారోత్సవాలను జరపనున్నాం. మే నెలలో సామాజిక వారోత్సవాలను పురష్కరించుకుని వివిధ రూపాల్లో సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాం. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల్లో మేడే ఉత్సవాల సందర్భంగా ఆటా-పాటా ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నాం. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికుల జీవితాలు దర్భరంగా మారుతున్నాయి.

యూనివర్సిటీ సౌత్ జోన్ జాతీయ హ్యాండ్ బాల్ క్రీడా పోటీలకు యేసురాజు ఎంపిక



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామానికి చెందిన యేసురాజు సౌత్ జోన్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పి ఈ టి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 29 న జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఆయన చెప్పారు. మే2 నుంచి 5వ తేదీ వరకు కేరళ రాష్ట్రం కొట్టయం లోని మహాత్మగాంధీ యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ జాతీయ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటాడని పి ఈ టి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారానికి ఎంపికైన ఎన్నవెళ్ళి రాజమౌళి



నవతెలంగాణ-సిద్దిపేట

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022 సంవత్సరానికి ప్రకటించిన సాహితీ పురస్కారాలలో భాగంగా సిద్దిపేటకు చెందిన కథల తాతయ్య, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఎన్నవెళ్ళి రాజమౌళి రచించిన ఆటపాట కథల సంపుటి బాలసాహిత్య విభాగంలో సాహితీ పురస్కారానికి ఎంపిక అయింది. బాలసాహిత్యంలో గత నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న కృషికిగాను ఈ పురస్కారం లభించడం పట్ల రాజమౌళి హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాజమౌళి సుమారు పది పుస్తకాల వరకు బాలసాహిత్యంలో ప్రచురించడం జరిగింది. గతంలో బాలసాహిత్యంలో తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం సిద్దిపేటకు చెందిన వారిలో మొదటగా సామలేటి లింగమూర్తి అందుకోవడం జరిగింది. రెండవ కవిగా రాజమౌళికి లభించడం పట్ల సిద్దిపేట బాలసాహిత్య కృషికి తార్కాణమని సిద్దిపేట బాలసాహిత్య రచయితలు తెలిపారు. కవులు ఐతా చంద్రయ్య, ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, గరిపల్లి అశోక్, క్రాంతికృష్ణ, నరసింహారావు, బస్వ రాజ్ కుమార్, తిరుపతి, చిరంజీవి, రామానుజ, నిర్మల, అనురాధ, లక్ష్మీ చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, సుధాకర్ లు అభినందనలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దు

- బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



నవతెలంగాణ-వర్గల్

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మంగళవారం నాచగిరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు నందన్ గౌడ్, రంగు ప్రదీప్ గౌడ్, మంకిడి స్వామి,రవీందర్ గౌడ్,రమేష్,మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అసెంబ్లీ నుండి భారీ మెజార్టీ సాధించాలి

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ నుండి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు భారీ మెజార్టీ తీసుకురావాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఇంటిలో పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో గజ్వేల్ మండలానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకట నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ అత్తిలి లక్ష్మయ్య, అడ్వకేట్ అశోక్ రెడ్డి, క్రిస్టియన్స్ సంఘం నాయకులు రూబేన్, బాపురెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ఆయా మండలాల నాయకులు మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, రంగారెడ్డి, రవీందర్ రెడ్డి, మామిడాల శ్రీనివాస్, సరేందర్, గోపాల్ రావు, నక్క రాములు గౌడ్, నక్క రేగొండ, సురేష్, సమీర్, గాడి పల్లి అనూ ఎఫ్ తో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి మండలంలో కార్యకర్తలు నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని నర్సారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని 175 మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు.

మున్సిపాలిటీలో భారీ మెజార్టీ తీసుకొస్తాం

- మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్, బిజెపిలను మే 13 లోపు ఖాళీ చేస్తామని, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను చైర్మన్గా పని చేసినప్పుడు ఉన్న కౌన్సిల్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని ఇప్పటికే కొందరు వచ్చినట్లు ఆయన చెప్పారు. అన్ని సామాజిక వర్గాలు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా ప్రభుత్వోన్నత,ప్రయివేటు పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ పావని మంగళవారం తెలిపారు. ఆదర్శ,కేజీబీవీ విద్యాలయాలు 9.8 జీపీఏ సాధించగా బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల 9.7 జీపీఏ సాధించారని ఎంఈఓ తెలిపారు.

గురుకుల పాఠశాలలో...

హుస్నాబాద్ లో నిర్వహిస్తున్న బాలిక గురుకుల పాఠశాలలో 58 మంది విద్యార్థినిలు పది పరీక్షలకు హజరవ్వగా 56 మంది ఉత్తీర్ణత సాధించి ముగ్గురు విద్యార్థినిలు 10 జీపీఏ సాధించారని ఎంఈఓ తెలిపారు.

మేడే ను జయప్రదం చేయండి

- గ్రామగ్రామాన ఎర్రజెండాల ఆవిష్కరణలు
- కార్మిక చట్టాలు రద్దుచేసిన బిజెపిని ఓడించండి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

కార్మికుల పోరాట హక్కు దినం మేడేను ఘనంగా జయప్రదం చేయాలని గ్రామ గ్రామాన కార్మిక జెండాలు ఎగరవేయాలని, సభలు సమావేశాలు నిర్వహించి కార్మిక చట్టాలు రద్దు చేసిన మోడీని ఓడించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో 16, 18 గంటల పని విధానం ఉన్న సమయంలో అంతర్జాతీయంగా ఉన్న కార్మిక సంఘాలు ఎనిమిది గంటల పని విధానం రావాలని తీర్మానించిన అనంతరం చికాగో దిహేగ్ మార్కెట్ వద్ద ప్రదర్శన చేస్తున్న క్రమంలో అమెరికాలోని పోలీసులు పెట్టుబడుదారులతో కలిసిపోయి ప్రదర్శన మీద దాడి చేశారని బాంబుల వర్షం కురిపించాలని అన్నారు. దానిలో ఆరుగురు మరణించి అనేకమంది గాయాలపాలు అవ్వడం జరిగిందని తెలిపారు. నాటి నుండి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మికుల యొక్క దీక్ష దినం మేడేను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల మీద రైతుల మీద సామాన్య ప్రజల మీద దాడి పెరిగిందని అన్నారు. మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం జరిగిందని అన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతాంగాన్ని నష్టం చేసే విధంగా మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తేవడం జరిగిందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు అంబానీ ఆదాని టాటా బిర్లా తదితర కంపెనీలకు ఈ 10 సంవత్సరాల కాలంలో 16 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించడం జరిగిందని అన్నారు. కార్మిక సంక్షేమానికి రైతు సంక్షేమానికి చర్యలు తీసుకోలేదని పైగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలు రద్దుచేసి 12 గంటల పని విధానం సంక్షేమ సంబంధించిన పథకాలు ఎత్తివేస్తూ యజమాన్యాల కనుకూలంగా నిర్ణయాలు చేసే విధంగా కార్మిక కోడ్లను రూపొందించడం జరిగిందని విమర్శించారు. కనీస వేతనాలు పెంచలేదని పైగా రోజువారీగా 178 రూపాయలు వేతనం సరిపోతుందని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి కార్మికులను మోసం చేసిందని అన్నారు. నూతన కోడ్ వలన కార్మికులను హైర్ ఫైర్ విధానంతో ఎలాంటి రక్షణ లేకుండా ఉందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ప్రతి కార్మికుడు భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రిజర్వేషన్లను, కార్మిక హక్కులను, సమ్మె హక్కులను కాపాడుకోవాలని పరిశ్రమల కార్మికులు గ్రామపంచాయతీ అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం మున్సిపల్ హమాలి భవనిర్మానం లారీ డ్రైవర్స్ ఆటో డ్రైవర్స్ కార్ డ్రైవర్స్ ఆసుపత్రి కార్మికులు కార్మిక వర్గం మేడే ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని ప్రతిజ్ఞ బూని మే డే ఉత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించండి

- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి : జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక,మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించి, వామపక్ష లౌకిక శక్తులను బలపరిచి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ కోరారు.మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు.పదేళ్ల బీజేపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు,ద్రవ్యోల్బనం,నిరుద్యోగం వంటి కీలక సమస్యలు చుట్టుముట్టాయని అన్నారు. కార్మికుల ఆర్థిక సమస్యలతో పాటు దేశ ప్రజలు ప్రజాస్వామ్యం,ఫెడరల్ స్ఫూర్తి,రాజ్యాంగ హక్కులు,లౌకికతత్వం,సామాజిక న్యాయం వంటి కీలక సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని పోరాడుతుంటే బీజేపీ ప్రభుత్వము మాత్రం ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ.178 ఉంటే సరిపోతుందని నిర్ణయించడం దుర్మార్గమన్నారు.కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తెచ్చిందని మండిపడ్డారు.వీటివల్ల యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె వేసే హక్కు రద్దయిందని, అలాగే 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటలకు పెంచే విధంగా నిర్ణయం చేయడం , కార్మికుల శ్రమను దోచుకోవడమేనని విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి మోసం చేస్తుందని,స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేలకోట్ల లాభాలు కట్టబెట్టే కుట్రలు చేస్తుందని దీనివల్ల రైతాంగానికి, విద్యుత్ వినియోగదారులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.ఎం,వీ యాక్ట్ 2019 చట్ట సవరణ ద్వారా దేశంలో 16 కోట్ల మంది రవాణా రంగ కార్మికుల ఉపాధిని దెబ్బతీసిందని విమర్శించారు.ఈ పదేళ్ల కాలంలో దేశంలో లక్షా మూడు వేళ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని,ఈ పాపం బీజేపీ ప్రభుత్వానిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు వ్యతిరేకమైన చట్టాలు తీసుకొచ్చి పోరాడుతున్న రైతుల పైన దాడులు దౌర్జన్యాలు చేసి 750 మంది రైతుల ప్రాణాలు తీసిన దుర్మార్గమైన ప్రభుత్వం బీజేపీ అని విమర్శించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు హమీ ఇచ్చి మోసగించిందని ,దేశంలోఎన్నడూ లేని విధంగా నిరుద్యోగ శాతం పెరిగిందన్నారు.శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి, బడా కార్పోరేట్ వాస్తవ ఆదాయం వందల రెట్లు పెరిగిందని దీనికి బీజేపీ ప్రభుత్వ విధానాలే కారణమన్నారు.నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు ప్రజలపై మోపారని,స్విస్ బ్యాంకులో నల్లధనాన్ని వెనక్కు తెచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తానన్న వాగ్దానం చేసి మోసగించారని గుర్తు చేశారు.ప్రభుత్వ విద్యావైద్య రంగాలను ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగిస్తూ వీటిని దేశ ప్రజలకు దూరం చేస్తున్నారని విమర్శించారు. మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కార్మిక వ్యతిరేక,కార్పొరేట్,మతోన్మాద బీజేపీ ని చిత్తుచిత్తుగా ఓడించాలని కార్మిక వర్గానికి,ప్రజానీకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్,కార్మికులు రాజిరెడ్డి, రాములు,స్వామి,రాజు,నరసింహులు,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

చేసింది లేకే బిజెపి క్యాలెండరు, పోస్టర్లు పంచుతోంది

- అసెంబ్లీలో ప్రామిసరీ నోట్లు..
- పార్లమెంట్ ఎన్నికల్లో గాడ్ ప్రామిస్‌లు ఇదే కాంగ్రెస్ తీరు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు
- అసెంబ్లీలో ప్రామిసరీ నోట్లు..
- పార్లమెంట్ ఎన్నికల్లో గాడ్ ప్రామిస్‌లు ఇదే కాంగ్రెస్ తీరు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ప్రజలకు చేసింది ఏమీ చెప్పలేక ఆ పార్టీ నేతలు ప్రజలకు క్యాలండర్లు, పోస్టర్లు పంచుతున్నారనిమాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రామిసరీ నోట్లు ఇచ్చి, ఇప్పుడు గాడ్ ప్రామిస్ లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు మళ్ళీ ఓటేస్తే వారి హామీలను ఆమోదించనట్లు అవుతుందని, ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఆటో యునియన్ కార్మికుల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ముందస్తుగా మేడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మేడే ను ఘనంగా జరుపుకుంటారని, బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులు కాల రాయబడ్డాయని అన్నారు. రాష్ట్రంలో ఆటో కార్మికుల జీవితాలు కాంగ్రెస్ పాలనలో రోడ్డున పడ్డాయని, 28మంది ఆటో కార్మికులు చనిపోతే రేవంత్ రెడ్డి కి చీమకుట్టినట్లు కూడా లేదని, కనీసం వారి కుటుంబాలను పరామర్శించలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 60రూపాయలు ఉన్న పెట్రోల్, డీజిల్ రేట్లు వందకు పెంచారని, రఘు నందన్ రావు సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్నాడని, అతనికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. సిద్దిపేట కు ఏ ముఖం పెట్టుకొని రేవంత్ రెడ్డి వస్తున్నాడని, కొడంగల్ కు తీసుకోపోయిన వెటర్నరీ కాలేజ్ నీ సిద్దిపేటలోనే కొనసాగిస్తానని చెప్పాకనే సిద్దిపేటలో రేవంత్ రెడ్డి అడుగుపెట్టాలని కోరారు. వెంకట్రామిరెడ్డి గెలుపుకు కార్మికులందరూ అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల సాయిరాం, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం బతకాలి..మోడీని గద్దె దించాలి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- కాంగ్రెస్ లో చేరిన పలవురు బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-బెజ్జంకి

బడుగుల బతుకులను బాగు చేస్తానని గద్దెనెక్కిన బీజేపీ మోడీ ప్రభుత్వం పదేళ్లలో ప్రభుత్వ రంగ సంస్థలను సంపన్నులకు కట్టబెట్టి ప్రజాధనాన్ని దోచిపెట్టిందని..ప్రజాస్వామ్యం బతకాలంటే..బడుగు బలహీన వర్గాలు,అగ్రవర్ణాల ప్రజలు ఐక్యతతో మోడీని గద్దె దించాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయ అవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలంలోని పలువురు మాజీ సర్పంచులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరగా ఎమ్మెల్యే కవ్వంపల్లి కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రజలకు కల్పించిన రిజర్వేషన్ హక్కులను తుంగలో తొక్కుతామని బీజేపీ నేతలు బహిరంగంగా వెల్లడిస్తున్నారని..ఇకనైనా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు మెల్కోని రాజ్యాంగం కల్పించిన అరకొర హక్కులను కాపాడుకోవాల్సిన సమయం అసన్నమైందని సూచించారు.బీజేపీ మనువాదంతో దేశ ప్రజల్లో వైరాశ్యాలు సృష్టిస్తూ స్వేచ్ఛ,హక్కులు, జీవనం విధానంపై దెబ్బకోడుతోందని ఇప్పటికైనా ప్రజలు అలోచించి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దెదించి దేశ ఔనత్యాన్ని,ప్రజాస్వామ్యాన్ని బతికించాలని కోరారు. అంతకుముందు వడ్లూర్ గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలింపించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల,గ్రామ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.నాయకులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఒగ్గు దామోదర్,లింగాల శ్రీనివాస్,పులి క్రిష్ణ,మంకాల ప్రవీన్,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,అయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు హజరయ్యారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ శ్రేణులు..

మండల కేంద్రం మాజీ సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులు,తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ కవ్వ లింగారెడ్డి,ముత్తన్నపేట మాజీ సర్పంచ్ బొల్లవేణి రాజయ్య తమ అనుచరులు,అయా గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు,పద్మశాలి సంఘం నాయకులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు గెలుపునకు శాయశక్తుల కృషి చేస్తామని మాజీ సర్పంచులు తెలిపారు.


సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-సిద్దిపేట

మే 2న సాయంత్రం సిద్దిపేటలో జరిగే కార్నర్ మీటింగ్ కోసం రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశాన్ని నియోజకవర్గం లోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్, దరిపల్లి చంద్రం, శివప్ప తెలిపారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఐదు గ్యారెంటీలను నెరవేర్చిందన్నారు. 2న జరిగే సీఎం కార్నర్ మీటింగ్ రూట్ మ్యాప్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖతో మాట్లాడి విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర్య వర్మ, జీవన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దాసరి రాజు, నాగరాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు గెలుపు ఖాయం



నవతెలంగాణ- గజ్వేల్

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. సోమవారం సాయంత్రం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో మండలంలో భారీ మెజార్టీ తీసుకొస్తామని ఆయన అన్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నారని మే 10 తేదీ వరకు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
బుధవారం | 01 మే 2024 | www.navatelangana.com

ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ట్రెయినీ ఐపీఎస్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్‌ను ట్రెయినీ ఐపీఎస్ మనోజ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ప్రాథమిక శిక్షణలో భాగంగా సంగారెడ్డి జిల్లాకు వచ్చిన ఆయన.. జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా పోలీసు అడ్మినిస్ట్రేషన్ గురించి ఆయనకు వివరించారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ విభాగం, ఐ.టి సెల్ పని తీరు గురించి వివరించారు. కార్యాలయ పరిసరాలు చూపిస్తూ జాగీలాల పని తీరు, జాగీలాలు పోలీసు శాఖకు అందించే సేవల గురించి తెలిపారు. సాయుధ బలగాల పనితీరు, సాయుధగారంలో వున్న ఆయుధాల గురించి ఒక్కొటిగా ఎస్పీ ఆయనకు వివరించారు. మోటార్ వెహికిల్ సెక్షన్, కమ్యూనికేషన్ వ్యవస్థ పోలీసు శాఖలో పనితీరును గురించి, తదితర విభాగాల గురించి తెలియజెప్పారు.

న్యాల్కల్ మండలంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-న్యాల్కల్



మండల పరిధిలోని రాఘవపూర్, ఇబ్రహీంపూర్, అత్నూర్, మల్గి, రత్నాపూర్, డప్పూర్ తదితర గ్రామాల్లో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అనిల్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాగా బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమైందని.. కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లోనూ కారు గుర్తుకే ఓటేసి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, నాయకులు నరసింహారెడ్డి, మాతంశెట్టి ప్రవీణ్, మల్గి మాజీ సర్పంచ్ మారుతి యాదవ్, రాఘవపూర్ మహ్మద్ అలీ, సుధాకర్ రెడ్డి, భూమారెడ్డి, ఉమేష్ పాటిల్, వసీం తదితరులు ఉన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (మే 1వ తేది నుంచి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది.. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



సురేష్ షెట్కర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రతీ గడపకు చేరుకు సురేష్ షెట్కర్ భారీ మెజార్టీతో గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్, వైస్ చైర్మెన్ శంకర్, కాంగ్రెస్ నాయకులు తాయరహళ్లి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



బీఆర్ఎస్ 14 సీట్లు గెలవడం ఖాయం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ 14 ఎంపీ సీట్లను గెలవడం ఖాయమని జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. పుల్కల్ మండల కేంద్రంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ అధినేత కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే నేటికీ గుర్తుండిపోయేలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ నాయకులు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. అధికారం చేపట్టి నాలుగు నెలలైనా.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదన్నారు. కాబట్టి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఐదు సీట్ల కంటే ఎక్కువ రావన్నారు. బీఆర్ఎస్ 14 సీట్లు గెలవడం ఖాయమన్నారు

శ్రీ సాయి కృష్ణ ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-సంగారెడ్డి





పదో తరగతి పబ్లిక్ పరీక్షలో సంగారెడ్డిలోని విద్యానగర్ పోతిరెడిపల్లిలో గల శ్రీ సాయి కృష్ణ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ డి.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో 59 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 59 మంది ఉత్తీర్ణతతో 100 శాతం ఫలితాలు సాధించారన్నారు. పి.శివ చంద్రహాస్ 9.8, ఎండి.అహ్మద్ అలీ 9.8 సాధించారన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెపారు. అభిన ందనలు తెలిపిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ భాష్యం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఆర్ఎల్ఆర్ విద్యాసంస్థల్లో శతశాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-జహీరాబాద్





పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జహీరాబాద్ పట్టణంలోని ఆర్ఎల్ఆర్ విద్యా సంస్థల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ విద్యాసంస్థల చైర్మెన్ లక్ష్మారెడ్డి తెలిపారు. 212 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 12 మంది విద్యా ర్థులు పల్లవి, దీపిక ,మైత్రి ,మహేందర్, అర్చన, చందన శ్రీ, సత్య సవయు, భువ న, మౌనిక, అలీనా తహరిమ్ ,శ్రీకాంత్ లు పదికి పది జీపీఏ సాధించారన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కవితా రెడ్డిని, సిబ్బందిని అభినందించారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన అనురిత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని విజేత స్కూల్ విద్యార్థి అనురిత మంగళవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏతో సత్తా చాటింది. దాంతో ఆమె కుటుంబ సభ్యులు, విజేత స్కూల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంత మంచి ఫలితాలు రావడానికి సహకరించిన టీచర్లకు, తల్లిదండ్రులకు శనిగారపు అనురిత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది.



బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తరుపున పార్టీ శ్రేణులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, బొల్లారం బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతు రెడ్డి ఆధ్వర్యంలో ఓల్డ్ విలేజ్ హనుమాన్ మందిర్ నుంచి గాంధీ విగ్రహం వరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి వెంకటరామరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమ బీఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-కొండాపూర్

60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో సాధ్యం కానీ అభివృద్ధి కార్యక్రమాలు పదేండ్ల కేసీఆర్ నాయకత్వంలో సాధ్యమయ్యాయని.. రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల పరిధిలోని అనంతసాగర్, సైదాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆంఎస్ హయాంలో అనేక సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేశామన్నారు. కానీ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. రైతు బంధు రూ.15000గా ఇస్తామని, సబ్సిడీ, పంటకు రూ.500 బోనస్, రైతురుణమాఫీ లాంటి హామీలచి.. నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాబట్టి రైతు,



ప్రజా సంక్షేమం కోరే బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డినే భారీ మెజార్టీతో ఈ ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండలాధ్యక్షుడు ఏం.విటల్, జెడ్పిటిసి పద్మావతి పాండు రంగం, రైతుబంధు అధ్యక్షుడు మల్లేశం, సర్పంచుల ఫోరం రుక్మద్దీన్, ఇంద్రారెడ్డి, సర్పంచులు శివ లీల జగదీశ్వర్, నర్సింలు, ఫయామ్, ప్రకాశం, రవి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక గాలి అనిల్



నవతెలంగాణ-జహీరాబాద్

పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుక గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోనే కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పించి..సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చేశామనాన్నరు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలవుతున్నా.. ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. వేలాది మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లను ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం.. నేటికీ ఏ ఒక్కరికి రూ.15 కూడా వేసిన పాపానా పోలేదన్నారు. ఇటువంటి నాయకుల వల్ల తెలంగాణ ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. కేంద్రంతో కొట్లాడి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులను తెచ్చుకోవాలన్నారు. అందుకు ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు . ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ మాలకపురం శివకుమార్, ఎన్నికల ఇంచార్జి దేవిప్రసాద్ జాడి మల్కాపూర్ఎం పీటీసీ భారత్ రెడ్డి, పరశురాం, బాగున్న, రాజు,శ్రీను, తిరుమలేష్, బలప్ప, నాగన్న, రాములు, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో పని దినాలు, కూలి రేట్లు పెంచుతాం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపడితే ఉపాధి హామీ పని దినాలను, కూలి రేట్లను పెంచుతామని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేశ్ షేట్కర్ అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్‌ను గెలిపించాలని నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీని బీజేపీ, బీఆర్ఎస్ నిర్వీర్యం చేశాయన్నారు. తాము అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు జీవిత బీమా, అలాగే రోజువారీ వేతనం రూ.400కు పెంచుతామన్నారు. కాబట్టి సురేష్ షెట్కార్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్గొండ, జ్ఞానేశ్వర్, గాల్ గొండా,అశోక్, సాయి,భీం గొండా,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పది ఫలితాల్లో సెయింట్ ఆంథోనీస్ విజయభేరీ



నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సంగారెడ్డి పట్టణానికి చెందిన శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ విద్యార్థులు విజయభేరీ మోగించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత సోలోమోన్‌రెడ్డి మాట్లాడుతూ..ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి ఉత్తీర్ణతకు కారణమైన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. నిరంతర కృషియే విజయానికి మూలమన్నారు. కాగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులు 10/10 జిపిఎ సాధించారన్నారు. 31 మంది 9.8, 37 మంది 9.7, 30 మంది 9.5, 24 మంది 9.3, 29 మంది 9.2, 22 మంది 9జిపిఏతోపాటు.. 9ఆపై జీపీఏ సాధించిన విద్యార్థులు 195 మంది ఉన్నారన్నారు. ఇంత మంచి ఫలితాలు రావడం తమకెంతో గర్వంగా ఉందని విద్యార్థు లను కొనియాడారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థు లకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయ బాలరెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి తదితరులున్నారు.

ఆసాని కుంట కబ్జాపై చర్యలు ఏవి?

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



ఆసానికుంట కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసు కోవడంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పుల్లగూర్ల లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 296/7/1, 296/7/2లో ఆక్రమణకు, కబ్జాకు గురైన భూ విషయమై.. గత మార్చి నెల 19వ తేదీన జిన్నారం తహశీల్దార్, ఆర్డీవో, నీటి పారుదల శాఖ ఈఈ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశానన్నారు. కాగా ఇంతవరకు దానిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. 2013లో జిన్నారం తహశీల్దార్ కబ్జాకు గురైన స్థలాన్ని కూల్చివేశారని.. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతమంది నాయకుల అండదండలతో మళ్ళీ కబ్జాకు పాల్పడ్డారన్నారు. అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకాడుతున్నారని మండిపడ్డారు. మాముళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపించారు. కబ్జాకు పాల్పడడమే కాకుండా షెడ్లు నిర్మించి ప్లాస్టిక్ రీసైక్లింగ్ పరిశ్రమకి లీజుకు సైతం ఇచ్చారని.. ఈ పరిశ్రమకు మున్సి పల్ నుంచి పన్నులు ఎందుకు వసూలు చేయడం లేదన్నారు. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసినా.. టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపు కున్నారన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కి ఫిర్యాదు చేశా న్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

పదిలో సత్తా చాటిన సంగారెడ్డి నారాయణ విద్యార్థులు



నవతెలంగాణ-సంగారెడ్డి

పది పరీక్షా ఫలితాల్లో సంగారెడ్డి పట్టణంలోని నారాయణ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ అన్నారు. మొత్తం 35 మంది విద్యార్థుల్లో 6 మందికి 10 జీపీఏ రాగా, 23 మందికి 9 జిపిఏ, 6 మందికి 8 జిపిఏ సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇష్టంతో, కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. చక్కని ప్రణాళికలు రూపొందించి ఉత్తమ ఫలితాలు సాధించ డంలో తోడ్పాటు అందించిన నారాయణ విద్యాసంస్థల సెంట్రల్ ఆఫీస్‌కి యజమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అభినం దించిన వారిలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం వల్లి కుమార్, కోఆర్డినేటర్స్ కనకరాజు, ఏడి అశోక్ కుమార్ ఉన్నారు.

మే 8న పటాన్‌చెరులో కేసీఆర్ రోడ్ షో

నవతెలంగాణ-పటాన్‌చెరు



లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా మే 8న నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో జరగనున్నదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ రోడ్డు షోను పరిష్కరించుకొని మంగళవారం పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, రామేశ్వరంబండ, బచ్చుగూడెం, పోచారం గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు రోడ్ షోకు హాజరు కాబోతున్నట్టు చెప్పారు. ఇందుకు అనుగుణంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జన సమీకరణ చేయనున్నట్టు చెప్పారు. గత పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను చూపెడుతూ ప్రజల ముందుకు వెళుతున్నామని, ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. కాబట్టి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాగా పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ కూడలిలో సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు జరిగే రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పాండు, నాయకులు దశరథ్‌రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మద్దతు కోరిన నీలం మధు, నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



మెదక్ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, టీఎస్ఐడీసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డిలు సీపీఐ(ఎం) మద్దతు కోరారు. ఈ మేరకు సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా నాయకులను కలిసి మెదక్ పార్లమెంటులో తన గెలుపు కోసం ఇండియా బ్లాక్ భాగస్వామ్య పక్షానికి మద్దతు ఇవ్వాలని నీలం మధు కోరారు. కాగా కార్యాలయానికి వచ్చిన వారిని ఆహ్వానించారు. పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, అఫీస్ కార్యదర్శి కృష్ణ, నాయకులు ఉన్నారు.

ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. మెదక్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని తమ పార్టీ శ్రేణులకు సూచిస్తామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నియంతృత్వ పోకడలను అవలంభిస్తోందని, 'నియంతృత్వ, కార్పొరేట్ అనుకూల, పేద వ్యతిరేక' పాలన నుంచి బయటపడటానికి బీజేపీని ఓడించడం తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ జూలకంటి ఆంజనేయులు, కౌన్సిలర్ నాగరాజు, రుద్రారం మాజీ సర్పంచ్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-కొండాపూర్

భూములు లాక్కొని, పేదలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మెన్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జయరెడ్డితో కలిసి మల్కాపూర్ నుండి తొగర్పల్లి శివాజీ సెంటర్ వరకు రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో నీలం మధు ప్రసంగిస్తున్న సమయంలో అక్కడికి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ప్రచార వాహనం వచ్చింది. దాంతో ఆ ప్రచార వాహనాన్ని చూపిస్తూ.. కలెక్టర్‌గా ఉన్న సమయంలో వెంకట్రామిరెడ్డి రైతులకు ఎన్నో అన్యాయాలు చేశారన్నారు. అలాంటి వ్యక్తికి బీఆర్ఎస్ అధిష్టానం ఎంపీ టికెట్ ఇచ్చిందని, ఇలాంటి వ్యక్తికి ఓటు ఎలా వేస్తారో ప్రజలే ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్నారు. ఈ ప్రచారంలో ఎంపీపీ మనోజ్ రెడ్డి, మండల అధ్యక్షులు ప్రభు, కొండాపూర్ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ నరసింహారెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, గ్రామాల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించిన అధికారులు ఎక్కడైనా గుర్తింపు పొందుతారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. న్యాలకల్ మండలంలోని మీర్జాపూర్ బీ.గ్రామంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో గజ్జెల గణేష్ ఎంపీహెచ్ఈఓ పని చేసి.. ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరోత్తం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గణేష్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో, డా.చంద్రశేఖర్, డా.సీతారామరాజు, డా.చక్రవర్తి, డా.నరేందర్, నాయకులు డి.మాణిక్ ప్రభు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బాల్ రాజ్, అశోక్, మాజీ సర్పంచ్ పీటర్ రాజు, భూమయ్య, శశికాంత్, శ్యామల, మల్లికార్జున్, చెంగల్ జైపాల్ శ్యామలత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్స్ రికవరీ..



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సదాశివపేట పోలీసులు రికవరీ చేశారు. ఆ ఫోన్లను యజమానులకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో, బస్సు ఎక్కే సమయాల్లో ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఒకవేళ ఫోన్ పోతే.. ఫోన్ బిల్లు, ఆధార్ కార్డు, తీసుకొని మీ సేవలో అప్లయి చేసి, స్వయంగా గాని ఆ యొక్క అప్లికేషన్‌ను పోలీస్ స్టేషన్లో ఇస్తే.. సిఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేసి ఆ ఫోన్‌ను బ్లాక్ చేయొచ్చు అన్నారు. ఆ తర్వాత ఫోన్ దొరికే అవకాశం ఉంటు ందన్నారు. ఎవరైనా సరే సెకండ్ హ్యాండ్ ఫోన్ కొంటే, దాని బిల్లు చూసి.. వారి వద్ద నుంచి తప్పకుండా బిల్ తీసు కోవాలన్నారు. బిల్లు లేని వారి దగ్గర ఫోన్ కొంటే.. కొన్న వారు కూడా డబ్బులు పోగొట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-జిన్నారం





మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండల పరిధిలోని బొల్లారం తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన విద్యా ర్థులు మానస, షర్మిలలు 10 జీపీఏ సాధించారు. అలాగే మంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మణికంఠ 9.8, బొల్లారం ఎన్విఆర్ స్కూల్ విద్యార్థి వి. ఆనంద 9. 8 జిపిఎఫ్ ఫలితాలను దక్కించుకున్నారు. కిరణం స్కూల్ విద్యార్థి ధరణి 9. 5, సెయింట్ జోన్స్ విద్యార్థి వి ఇందు 9.5 జిపిఏ సాధించారు. కొడకంచి మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, జిన్నారం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, జిన్నారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ బొల్లారం, ఎస్ వి ఆర్, కె.వి.ఆర్ బొల్లారం పాఠశాలలు శతశాతం ఫలితాలను సాధించాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 47 మంది విద్యార్థులకు గాను 46 మంది ఉత్తీర్ణత సాధించగా ఒకరు ఫెయిల్ అయ్యారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.

బహిరంగ సభకు తరలి వెళ్లిన నాయకులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మెదక్ జిల్లా అల్లాదుర్గం ఐబి వద్ద మంగళవారం నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు మండలంలోని న్యాల్‌కల్, చాల్కి, మిర్జాపూర్ (బి), మామిడ్గి, గంగాన్వర్, వడ్డీ గ్రామాల చౌరస్తాల నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు ఓంకార్, పాండురంగారావు పాటిల్, మామిడ్గి మల్లేష్ పాటిల్, మల్లేష్, నర్సింలు, రాము తదితరులు ఉన్నారు.



ఘనంగా ముగిసిన బీరప్ప జాతర

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



పుల్కల్ మండల కేంద్రంలో గత వారం రోజులుగా ఉత్సాహంగా జరిగిన బీరప్ప జాతర మంగళవారంతో ముగిసింది. ఈ మహోత్సవాలకు గొల్ల కురుమలు, గ్రామం లోని అన్ని వర్గాల ప్రజలు హాజరై భక్తులకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా కృషి చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఈ జాతరకు మీడియా మిత్రుల కృషి ఎంతగానో ఉందని.. వారికి ఆలయ కమిటీ నుంచి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ, కురుమ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెంకట కాజా దర్గాను దర్శించుకున్న గాలి అనిల్ కుమార్

నవతెలంగాణ-పట్‌పల్లి



మండల కేంద్రంలోని వెంకట కాజా దర్గాను జహీరా బాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన వెంట ఆందోల్ నియో జక మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ మంజుశ్రీ భర్త జైపాల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్‌గౌడ్, ఎంపీపీ పత్రి కృష్ణవేణి భర్త నర్సింలు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, శ్రీహరి, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

పదిలో రాణించిన మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని బూచినెల్లి గ్రామ పరిధిలో గల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో 74 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపల్ రేచల్ తెలిపారు. పాఠశాలలో 9.7 హైయెస్ట్ మార్కులు సాధించిన విద్యార్థినిలు సఫోరా ఇన్సియా శైలు 9.5 సాధించిన విద్యార్థినులు అయిషా, మహీన్, ఫాతిమా, మానసలను అభినందించారు. విద్యార్థినులు ఇంకా మెరుగైన ర్యాంకులు సాధించే విధంగా.. వారికి విద్యాబోధన చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సంబురాలు చేశారు.

పది ఫలితాలలో సెయింట్ ఆన్స్ విజయ ఢంకా

నవతెలంగాణ-సంగారెడ్డి





పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సెయింట్ ఆన్స్ పాఠశాలలోని 74 మంది విద్యార్థుల్లో 8 మంది 10 జీపీఏ, నలుగురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించడంతోపాటు.. 100 శాతం ఉత్తీర్ణతతో విజఢంకా మోగించిందని పాఠశాల కరస్పాండెంట్ కె. ఆంథోనీరెడ్డి అన్నారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. నిరంతర కార్యసాధన, సరైన విద్యాప్రమాణాలు, చక్కటి ప్రణాళిక విద్యార్థులను ఉన్నతస్థానంలో నిలబెడుతాయన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన తల్లి దండ్రులకు, ఉత్తమ బోధన ఉత్తమ ఫలితాలకు నాంది అని విద్యార్థులకు సరైన రీతిలో మార్గనిర్దేశనం చేసిన ఉపాధ్యాయ బృందానికి, సత్ఫలితాలు పొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నేటి నుంచి గంగారంలో యోగా శిక్షణా శిబిరం



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో నేటి(బుధవారం) నుంచి ఈనెల 31 వరకు వేసవి యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు యోగా కోచ్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఎవరైనా నేర్చుకోవచ్చన్నారు.

పదిలో సత్తా చాటిన వెంకటేశ్వర విద్యార్థులు

నవతెలంగాణ-జహీరాబాద్





జహీరాబాద్ పట్టణంలోనే పురాతనమైన ప్రైవేటు పాఠశాల వెంకటేశ్వర ప్రయివేటు పాఠశాల విద్యార్థులు పది పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. 29 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. పాఠశాలలో 9.7 హైయెస్ట్ జీపీఏ వచ్చిందని పాఠశాల ప్రిన్సిపల్ దశరథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 9.7 మార్కులు సాధించిన నక్షత, స్వార్థిక, విశాల్‌లను పాఠశాల యజమాన్యం సన్మానించి మిఠాయిలు తినిపించారు.

గంగారం పాఠశాలలో శతశాతం ఉతీర్ణత



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరధిలోని గంగారం ఉనత్న పాఠశాలలో 19 మంది పదో తరగతి పరీక్షలు రాయగా.. 19 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయులు పండరి నాయక్ తెలిపారు. వారిలో ఈశ్వర్ నాయక్ 9.7 మార్కులు సాధించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

మండలంలో 381 మంది పాస్.. 8 మంది ఫెయిల్

నవతెలంగాణ-న్యాల్‌కల్



పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 98శాతం మంచి ఫలితాలు వచ్చాయని ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. 389 మంది పరీక్షలు రాయగా 381 విద్యార్థులు పాసయ్యారని.. 8 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. 9 ప్రభుత్వ పాఠశా లలు 98 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. న్యాల్‌కల్, మెటల్‌కుంట పాఠశాలల విద్యార్థులు సద్దాం, ఆఫియా బేగం 9.8 జీపీఏ సాధించారన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించడం పట్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.



బీ.బీ పాటిల్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బి.బి పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పాండు రంగారావు పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో బి.బి పాటిల్ కోడలు వచన పాటిల్, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఓంకార్, నాయకులు రాజోల పాండు రంగారావు పాటిల్, ఎంపీటీసీ దేశెట్టి పాటిల్, బసవరాజ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి , మల్లేష్, రాహుల్, రాము, నరసింహులు తదితరులు ఉన్నారు.

మద్దూరు,దూల్మిట్ట పది ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత





నవతెలంగాణ-మద్దూరు

పదో తరగతి ఫలితాల్లో మద్దూరు,దూల్మిట్ట మండలంలోని మోడల్ స్కూల్,కస్తూర్బా గాంధీ, పాఠశాల మద్దూరు, రేబర్తి, సలాక్ పూర్, నర్సాయపల్లి, దూల్మిట్ట మండలంలోని దూల్మిట్ట, బైరాన్ పల్లి, కొండాపూర్, రెడ్యానాయక్ తండ, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డి, మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ పాఠశాలలో చదువుతున్న బొప్ప ప్రణీత, అర్జుల ప్రసన్న, ఇరుమల్ల అఖిల, తౌటి హర్షిత, బైరాన్ పల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన ధరావత్ గణేష్ 10/10 సాధించినట్లు ఆయన తెలిపారు, 10 జీపిఏ సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు

అక్కన్నపేట మండలంలో వంద శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి ఉదయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోవర్ధనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తేజస్విని 9.5 జీపిఏ సాధించి మండల టాపరిగా నిలిచిందన్నారు.

విద్యార్థులకు శుభాకాంక్షలు.. అధికారులకు అభినందనలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



పది ఫలితాల్లో సిద్దిపేట జిల్లా విద్యార్థులు గత స్ఫూర్తిని చాటి చెప్పారనీ, జిల్లా మరోసారి రాష్ట్ర స్థాయిలో ఆదర్శ ంగా నిలిచేలా సత్తాచాటారనీ, ఫలితాల్లో రెండో స్థానంలో నిలి చిందనీ, విద్యార్థులకు శుభాకాంక్షలు, అధికారులకు అభినం దనలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గత సంవ త్సరం 98.65 ఉత్తీర్ణత శాతం రాగ, ఈ సంవత్సరం 98.68 శాతం తో గత సంవత్సరం కంటే 0.3 శాతం పెరిగి ందన్నారు.నిరంతరం పర్యవేక్షణ, విద్యార్థులకు డిజిటల్ క్లాస్ లు, ప్రత్యేక తరగతులు, తల్లి తండ్రులకు ఉత్తరం, అదే విధంగా కాన్ఫరెన్స్ ద్వారా నింపిన ఆత్మవిశ్వాసం తో పదిలో రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచేటట్టు చేసిందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకపోయేంత మాత్రాన జరిగిన నష్టం ఏమీ లేదనీ, మరోసారి పరీక్ష రాసి పాస్ కావచ్చునీ, ఎవరు తీవ్ర చర్యలకు పాల్పడవద్దని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు పిల్లల్ని మందలించకుండా ప్రేమతో వ్యవహరించండనీ సూచించారు.

నాలుగు నెలల్లోనే విఫలమైన ప్రభుత్వం

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధా కిషన్ శర్మ

నవతెలంగాణ-కొండపాక



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాలుగు నెలల్లోనే పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ అన్నారు. మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి మద్దతుగా కొండపాక మండలం బంగారం, రాంపల్లి గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ వైఫల్యాన్ని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొద్దుల కనకయ్య, అనంతుల ప్రశాంత్, నర్రా జైపాల్ రెడ్డి, రాగల దుర్గయ్య, నూనె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో సిద్దిపేటకు రెండో స్థానం పట్ల అభినందనలు



నవతెలంగాణ-సిద్ది పేట

ఎస్ఎస్‌సి ఫలితాలలో సిద్దిపేట జిల్లా 98.65 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో రెండవ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు, జిల్లా అధికారులకు అభినందనలు తెలుపుతున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి అన్నారు. మంగళవారం పది ఫలితాలలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాధికారి ఈ .శ్రీనివాసరెడ్డి ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యాయ బృందం తో పాటు, జిల్లాలోని మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చివరి వరకు సమన్వయం పనిచేయడం వల్లనే రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జిల్లాలోని మండల విద్యాధికారులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు జిల్లా కమిటీ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పీ .రామ స్వామి, కొండపాక మండల విద్యాధికారి పీ.శ్రీనివాస్ రెడ్డి, ఏసి ఈజీ లక్ష్మయ్య ఉపాధ్యాయులు వీరేశం ,ఎంఐఎస్ కోఆర్డినేటర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పనులు చేస్తూ..పస్తులు..!

- వేతనాలందక గడ్డు పరిస్థితిలో పంచాయతీ కార్మికులు
- పట్టించుకోని ప్రభుత్వం..

నవతెలంగాణ-బెజ్జంకి



పనులు చేస్తూనే..పస్తులుండాల్సిన గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు పంచాయతీ పారిశుధ్య కార్మికులు. ఊరంతా ఊడ్చీ.. మురుగు కాల్వలు శుభ్రపరిచి గ్రామాల పరిశుభ్రతకు పాటు పడుతున్నారు పంచాయతీల కార్మికులు.గత ఐదు నెలలుగా ప్రభుత్వం కనీస వేతనాలందించక పోవడంతో కుటుంబాలను నెట్టుకురావడం ఇబ్బందిగా మారిందని పంచాయతీ పారిశుధ్య కార్మికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకాధికారులు పంచాయతీల్లో సమయానుకూలంగా పనులు చేయించుకుంటున్నారని..ప్రభుత్వం అందించే వేతనాలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని పంచాయతీ కార్మికుల సంఘం మండలా ధ్యక్షుడు అశోక్ మంగళవారం అవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా వేతనాల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి వేతనాలందించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.

ఉమ్మడి కొండపాకలో 12 మందికి పది జీపీఏ

నవతెలంగాణ-కొండపాక





కొండపాక మండలంలో 12 మంది విద్యార్థులకు పది జి పి ఏ సాధించారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో ఐదుగురికి 10 జీపీఏ పాయింట్ రాగా సెంట్ ఆన్స్ పాఠశాలలో ఐదుగురికి, కొండపాక పాఠశాలలో చదువుతున్న వైష్ణవి,మర్పడగ పాఠశాలలో చదువుతున్న ముబీన్ కు పదికి పది పాయింట్లు సాధించారు.వైష్ణవిని తెలంగాణ జాగృతి నాయకుడు అనంతుల ప్రశాంత్ శాలువాతో సత్కరించి పదివేల రూపాయల నగదు అంద చేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య పాల్గొన్నారు. మర్పడగ విద్యార్థి ముబీన్ ను మర్పడగ క్షేత్ర నిర్వాహకుడు హరనాథ్ శర్మ శాలువాతో సత్కరించారు.పది జీ పి ఏ సాధించిన వారికి వెయ్యి రూపాయలు తొమ్మిది పాయింట్లు సాధించిన ఒక్కొక్కరికి ఐదు వందల చొప్పున అంద చేస్తామన్నారు.కాగా కొండపాక మండలంలో 450 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించి వంద శాతం సాధించినట్టు ఎం ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కుకునూర్ మండలంలో 195 మంది విద్యార్థులకు 194 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపాడు.వంద శాతం సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు.

మద్దూరు సీహెచ్ఓ శేషగిరి పదవీ విరమణ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా విధులు నిర్వర్తించిన జీడి కంటి శేషగిరి, మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది శేషగిరి కి వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం శేషగిరి మాట్లాడుతూ 35 ఏండ్ల పాటు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సేవలు అందించినట్లు ఆయన తెలిపారు, 2018లో మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సి హెచ్ ఓ గా వచ్చినట్లు ఆయన తెలిపారు. తన విధి నిర్వహణలో ప్రతి ఒక్కరికి మేలు చేశానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

'బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి'



నవతెలంగాణ-సిద్దిపేట

బి ఆర్ ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు 33వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మొయిజ్ తెలిపా రు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి లు రెండు ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగించాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరె మియా, పాషా, ఆరిఫ్, అద్నన్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

శోధనకు అంతర్జాతీయ సహకారం

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో కొరియా రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ గంగరాజు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఔత్సాహిక ఆధ్యాసకులు తమ పరిశోధనలను కొనసాగించడానికి అంతర్జాతీయంగా సహకారం లభిస్తోందని దక్షిణ కొరియాలోని చుంగ్ అంగ్ విశ్వవిద్యాలయంలోని యానిమల్ బయోటెక్నాలజీ, బీఈటీ పరిశోధనా కేంద్రం రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ గంగరాజు గెడ్డ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'బయోమెడికల్ అప్లికేషన్ల కోసం కార్బన్ డాట్స్ వర్తమాన పురోగతి' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అంతర్జాతీయంగా పరిశోధనలను ప్రోత్సహించడానికి దక్షిణ కొరియా అపారంగా నిధులను వెచ్చిస్తోం దని, అందుకోసం స్వదేశంలో మంజూరు చేస్తున్న నిధులను కొంతమేర తగ్గించినట్టు డాక్టర్ గంగరాజు తెలిపారు. అవేకాకుండా ఆసియా ప్రాజెక్టులు, ముఖ్యంగా మలేసియా, ఇండోనేసియా, లెవాన్ల నుంచి కూడా చాలా పరిశోధనా ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయ న్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, పరిశోధన ప్రాజెక్టులను పొందడానికి ఉమ్మడి పరిశోధన పత్రాల ప్రచురణం ఆవశ్యకతను తెలిపారు. సూక్ష్మ పదార్థం బయో మెడికల్ అప్లికేషన్ల గురించి ఆయన ప్రసంగిస్తూ, కార్బన్ డాట్స్, వాటి వినియోగం, డ్రగ్స్ లోడింగ్, డెలివరీ మెకాని జమ్స్ వంటి వాటిని వివరించారు. అలాగే కార్బన్ చుక్కల చికిత్సా లక్షణాలు, సంశ్లేషణ పరిస్థితుల ఎంపికపై ఆధార పడి ఉంటాయన్నారు. ఔషధ మొక్కల నుంచి ఉత్పన్నమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను గుర్తిం చడం, వాటి చికిత్సా సామర్థ్యాన్ని అన్వేషించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. తొలుత, ఫార్మసీ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, ఆహుతులకు పరిచయం చేశారు.

వెంకట్రామారెడ్డి గెలుపు తథ్యం



నవతెలంగాణ-దుబ్బాక

మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి పరిపాటి వెంకట్రామారెడ్డి గెలుపు తథ్యమని బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు అన్నారు. కాంగ్రెస్,బీజేపీ పై ప్రజలకు నమ్మకం లేదని,సబ్బండ వర్గాలు బీఆర్ఎస్ వైపే ఉన్నాయని స్పష్టం చేశారు. మంగళవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదన్నారు.కాంగ్రెస్ సర్కార్ రైతులను కంటతడి పెడుతుందని, మార్కెట్‌లో ధాన్యం పోసి నెలరోజులు అవుతున్నా కొనుగోలు చేపట్టడం లేదని విమర్శించారు. రైతులకు మేలు చేకూరాలంటే కేసీఆర్ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట బీఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి,నాయకులు ఆస బాబు, మహంకాళి పలువురున్నారు.

జహంగీర్‌ను గెలిపించండి

- ఉపాధి హామీ, హమాలీ కార్మికులతో సీపీఐ(ఎం), సీఐటీయూ నేతలు

నవతెలంగాణ-చేర్యాల



అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని సిఐటియు హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో కోరారు. మండల పరిధిలోని కడవేరుగు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి గ్రామాలలో మంగళవారం హమాలీ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్న ప్రదేశాలకు వెళ్లి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో ప్రజల సమస్యలపై గొంతు వినిపించే నాయకుడు ఉండాలని అందుకోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్న మహమ్మద్ జహంగీర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

ఓక్రీ ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

చేర్యాల పట్టణ కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థులనుంచి అడ్మిషన్లు తీసుకుంటున్న ఓక్రి ఇంటర్నేషనల్ స్కూల్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ ఉపాధ్యక్షుడు తాడూరు భరత్ కుమార్ డిమాండ్ చేశారు.కొమురవెల్లి మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో తాడూరు విక్రం అధ్యక్షతన మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భరత్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా ఓక్రి ఇంటర్నేషనల్ స్కూల్ ను నడుపుతూ ముందస్తుగానే అడ్మిషన్లు తీసుకుంటున్నారని తెలిపారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఓక్రీ ఇంటర్నేషనల్ స్కూల్ పైన చర్యలు తీసుకొని వారికి ఎలాంటి అనుమతి ఇవ్వరాదని తెలిపారు. ఇప్పటికే చేర్యాల పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాల నడుపుతున్నారని,ప్రస్తుతం ఓక్రీ ఇంటర్నేషనల్ స్కూల్ వచ్చిందని తెలిపారు. వీటిపై ఎంఈఓ, డిఇఓ లు స్పందించి రెండు స్కూల్ ల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, హరిబాబు, లడ్డు, ఢిల్లీ నరేందర్, యోగేష్ పాల్గొన్నారు.

నేటినుంచి దుద్దెడలో ఫుట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరం

నవతెలంగాణ-కొండపాక



వేసవి కాలంలో పిల్లలకు మానసికోల్లాసం, గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల ఆసక్తితో పెంపోందిచుటకు జిల్లా క్రీడలు, యువజన శాఖ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఫుట్‌బాల్ క్రీడలో నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దుద్దెడ గ్రామంలో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శిక్షణ శిబిర ఇన్‌చార్జ్ ఏఐఎఎఫ్ కోచ్ ఎండి అజార్ షరీఫ్ తెలిపారు. మే 1 నుంచి 31 వరకు ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరం ఉదయం, సాయంత్రం వరకు జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అజార్ పేర్కొన్నారు.



కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గొల్లకుంటకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన వెంకటయ్య, నార్లపురం సమ్మయ్య, యాదగిరి, పరశురాములు, రామస్వామి, పోతారం (జే) చెందిన గజ్జెల్లి సంపత్ కుమార్, బంక చిన్న మల్లయ్య, వనం మధు, సంపత్, మంకిడి మల్లయ్య, వెంకటేష్ ,రాజు, ఎండి అఫ్జల్ పాషాలు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు...



రఘునందన్‌రావును గెలిపించాలి

నవతెలంగాణ- రాయపోల్

మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పదవుల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు మారడం జరిగిందని, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉండి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో రైతులను అరిగోసలు పెట్టి అక్రమంగా భూములు లాక్కొని నట్టేట ముంచిన ఘనత వెంకటరామిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీజేపి నాయకులు రవి,యాదగిరి,చందు,రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 16
మెదక్
బుధవారం | 01 మే 2024 | www.navatelangana.com

10వ తరగతి ఫలితాల్లో మెరిసిన అహ్మదిపూర్ ఆణిముత్యం

నవతెలంగాణ- గజ్వేల్



పదవ తరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం విద్యాశాఖ అధికారులు ప్రకటించడంతో గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో విద్యార్థి 10 జీపీఏ సాధించిందని ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ తెలిపారు. అహ్మదిపూర్ గ్రామానికి చెందిన బొల్లు హాసిని కూతురు అహ్మదిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ఫలితాల్లో ఎం జి పి ఏ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ శాలువాతో చిరు సత్కారం చేశారు. ఇలాంటి విద్యార్థిని, విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివితే జీవితంలో బాగా రాణిస్తారు అని అన్నారు. హాసిని ముమ్ముందు పై చదువులలో కూడా పేరు ప్రఖ్యాతులు సంపాదించి తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలలకు పేరు తేవాలని కాంక్షించారు.. ఈ సందర్భంగా హాసిని తల్లి భార్గవిని కూడా అభినందించారు. మరియు ఉపాధ్యాయులు దయానంద్, హాఫిజ్, శ్రీనివాస్ ,శ్రీనివాస్ అభినందించారు.

ఎస్ఎస్ సి ఫలితాలలో రవీంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవ తెలంగాణ - సిద్దిపేట



స్థానిక రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్ సి 2024 ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆలియా 10 జి పి ఏ మరియు ఏ. నేహా 9.8, బి. చరిత 9.8, డి. అనిమిష 9.8 సాధించారు. 28 మంది విద్యార్థులకు 18 విద్యార్థులు 9 జీపీఏ పైన సాధించారు. పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఇ.హరి కిషన్, యాజమాన్యం, ఉపాధ్యాయ బందం అభినందించారు....

మండలంలో 10 తరగతి ఉత్తీర్ణత శాతం 99%

నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలను విడుదల చేసిన సందర్భంలో మండలంలోని విద్యార్థులు 99% ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. రాంపూర్, నస్కల్, నిజాంపేట, నందిగామ, కల్వకుంట, నార్లాపూర్, రెండు ప్రైవేటు పాఠశాలలు శ్రీ శంకర, గుడ్ షెఫర్డ్ పాఠశాలలలో 100% ఉత్తీర్ణులు కాగా చల్మెడ పాఠశాలలో 93.7% ఉత్తీర్ణులైనారు. మండలంలోని మొత్తం ఉత్తీర్ణత శాతం 99% గా గుర్తించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత శాతం పెరిగినందుకు మండల విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన కాకెల్లి లింగం (35) అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున దహన సంస్కారాల నిమిత్తం మాజీ ఎంపీటీసీ చింతల స్వామి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

బహిరంగ సభకు తరలివెళ్లిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అల్లాదుర్గంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మంగళవారం నర్సాపూర్ పట్టణం నుంచి కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రజలు భారీగా తరలి వెళ్లారు.

బాధితుడికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని గంగాయి పల్లి గ్రామనికి చెందిన తలారి రమేష్ కు ఆపరేషన్ అయినందున అతని వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం జడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తా తన వంతు సహాయంగా 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ విభాగం మండల అధ్యక్షులు పవన్ కుమార్, నాయకులు సదానందం, శ్రీశైలం, తలారి సురేష్, జహంగీర్ పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో 94% ఉత్తీర్ణత

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



పెద్దశంకరంపేట మండలంలో ఎస్ఎస్‌సి లో 94% ఉతీర్ణతసాధించారు మండలం లో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి 321 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు ఇందులో 290 విద్యార్థులు ఉతీర్ణత సాదించా రూ.31 విద్యార్థులు పెయిలు అయ్యారు ప్రవేట్ పాఠశాల నుండి 34 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణత సాధించారు మండలంలో అత్యధిక జీపిఏ తెలంగాణ మాడల్ పాఠశాల అమ్మాయి సూచిత శ్రీ 9.8 మార్కులతో మండల్ టాపర్‌గా నిల్చారు.

పాపన్నపేటలో 94. 89 శాతం ఉత్తీర్ణత

మండల టాపర్ గా కుర్తివాడ విద్యార్థిని వరలక్ష్మి

నవతెలంగాణ-పాపన్నపేట



పాపన్నపేట మండల పరిధిలో పదో తరగతి పరీక్షలలో 94.89% ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 529 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో బాలురు 283, బాలికలు 246, పరీక్షకు హాజరు కాగా బాలురు 270 మంది ఉత్తీర్ణత (95.4/) సాధించగా, బాలికలు 232 (94.3/) ఉత్తీర్ణత సాధించారు. కాగా కుర్తివాడ ఉన్నత పాఠశాలకు చెందిన వరలక్ష్మి 9.8 జీపిఎ సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఇదిలా ఉండగా మండల పరిధిలోని కుర్తివాడ, గాంధారి పల్లి, కోడపాక, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు 100కు 100% ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్ గా నిలిచిన కుర్తివాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు తో పాటు 100% ఉత్తీర్ణత సాధనకు కృషి చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మండల విద్యాధికారి నీలకంఠం అభినందించారు.

డాన్ బాస్కో పాఠశాల విద్యార్థుల విజయకేతనం



విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో విజయకేతనం ఎగరవేశారు. పాఠశాలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చి పెట్టారు. పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు సహార, కీర్తన లు 10.10 పాయింట్లు సాధించి టాపర్లుగా నిలిచి పాఠశాల కు మంచి గుర్తింపు తెచ్చి పెట్టారు. ఇందుకు పాఠశాల యజమాన్యం చైర్మన్ నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ మేఘన, ఉపాధ్యాయులు టాపర్లుగా నిలిచిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్

నవతెలంగాణ- కౌడిపల్లి



బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేసినందుకు మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సార రామా గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బీట్ల తాండ, లింగంపల్లి, కొట్టాల, వెల్మకన్నె, కుకుట్లపల్లి, బుజరంపేట్, మనంతాయపల్లి తాండ, షేర్ తాండ, కన్నారం, మహ్మ నగర్, కొత్తచెరువు తండా, పీర్ల తండా, మర్రిచెట్టు తండా, సలాబత్పూర్, గ్రామపంచాయతీలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారాన్ని కి మండల బిఆర్ఎస్ నాయకులు విజయవంతం చేయడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు సారా రామ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఎన్నికల వేళ్ళలో కాకుండా నిరంతరం ప్రజల్లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయలన్నారు.

వేసవిలో త్రాగునీటి సమస్యపై దృష్టి సారించాలి

ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

వేసవిలో ప్రజలు ఎదుర్కొనే తాగునీటి సమస్యపై దృష్టి సారించాలని ఎంపిపి స్వరూప నరేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బారాస ప్రజా ప్రతినిధులు కొందరు మాత్రమే హాజరయ్యారు. 31 గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులు పంచాయతీ సెక్రెటరీ హాజరయ్యారు. వారి ఉద్దేశించి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఎలాంటి అభివృద్ధి పనులకు చేయకుండా మాట్లాడాలని ఎంపీడీవో జగదీశ్వర చారి సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై స్పెషల్ అధికారులు సభాముఖంగా మాట్లాడారు. రానుంది వర్షాకాలం కనుక కరెంటు వైర్లు చేతి లేపితే అందినంత దూరంలో వేలాడుతున్నాయని వాటిని వెంటనే సరి చేయాలని విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు సూచించారు. వ్యవసాయ అధికారి ఝాన్సీ మాట్లాడారు యాసంగి సీజన్లో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహిస్తున్నమన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని జనుము జీలుగా వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రైమరీ హెల్త్ సిబ్బంది మాట్లాడారు. ప్రభుత్వ దావఖానలో ప్రసవాల రేటు పెరిగిందని ఎప్పటికప్పుడు బీపీ టైఫాయిడ్ మలేరియా వంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వెల్దుర్తి మండలానికి బస్సులు లేక ఉద్యోగస్తులు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఆర్టీసీ సిబ్బందికి తెలిపారు. వెంటనే స్పందించిన ఆర్టీసీ సిబ్బంది కొత్త బస్సులు అందుబాటులోనికి వస్తున్నాయని రాగానే బస్సునడుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రమేష్ గౌడ్ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి ఎంపీడీవో జగదీశ్వర్ ఆచారి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



రైతులకు డబ్బులు త్వరగా వచ్చేలా నిర్వాహకులు చూడాలి

అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి సరస్వతి

నవతెలంగాణ-నర్సాపూర్



కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్మిన రైతులకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సకాలంలో ట్యాబ్ ఎంట్రీ చేసి డబ్బులు త్వరగా వచ్చేలా చూడాలని అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి సరస్వతి అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి, మంతూర్, కాజీపేట గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో ఆమె సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి సరస్వతి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఏపీఎం గౌరీ శంకర్, సీసీ ప్రవీణ, సీఏలు మహేశ్వరి, జ్యోతి, స్వప్న గ్రామ సంఘాల కమిటీ మెంబర్లు రైతులు పాల్గొన్నారు.

విష్ణు ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణ సాధించారు. పాఠశాల నుంచి 55 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో పాఠశాలకు చెందిన అక్షిత్ గౌడ్ అనే విద్యార్థి 10.10 పాయింట్లు సాధించి టాపర్‌గా నిలిచాడు. అదేవిధంగా పాఠశాలకు చెందిన నేతల్ చౌదరి 9.8, సీ నివేదిత 9.8 మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చారు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామి, ఉపాధ్యాయులు విశ్వనాథ్‌లు అభినందించారు.

పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత

నవ తెలంగాణ - రాయపోల్



పదో తరగతి పరీక్షలకు రాయపోల్ మండలంలో మొత్తం 305 మంది విద్యార్థులు హాజరుకాగా 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని మండల విద్యాశాఖ అధికారి నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 6 జిల్లా పరిషత్ పాఠశాలలు,1 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 305 విద్యార్థులు ఉన్నారు. వీరిలో 305 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అనాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులు, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 82 మంది విద్యార్థులు, రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 76 మంది విద్యార్థులు, రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులు, రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 37 మంది విద్యార్థులు, వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులు, కేజీబీవీ 39 మంది విద్యార్థులతో కలిపి 305 ఉండగా మండలం మొత్తం 100% ఉత్తీర్ణత సాధించారు. కాగా మండలంలో ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ గ్రేడ్ సాధించారు. వారిలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నిఖిత, రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.అఖిల 10 జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకువచ్చారు.

నా చివరి శ్వాస వరకు ప్రజాసేవకే అంకితమవుతా

హుస్నాబాద్ నుంచి జనటం 4 లైన్ చేయిస్తా.

రాక్షస మోడి సర్కార్ ను కూల్చేద్దాం.

కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు.

నవతెలంగాణ-అక్కన్నపేట



కరీంనగర్ ప్రజల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తానని కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలో కార్నర్ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాముడి పేరు చెబుతూ ఓట్లు దండుకున్నదని, అభివృద్ధి అనేది మరిచిందని అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ అధికారంలోకి రావాలనుకుంటున్న రాక్షస మోడీ ప్రభుత్వాన్ని కూల్చేద్దామని అన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా తీసేస్తానని బిజెపి మాట్లాడుతోందని, దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల రిజర్వేషన్లు పూర్తిగా గంగలో కలుస్తాయని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కనుమరుగవుతుందని అన్నారు. కాబట్టి బీజేపీ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలు అమలవుతున్నాయని, ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణలో ప్రతి మహిళకు మహాలక్ష్మి స్కీం ద్వారా 2500 రూపాయలు, అర్హులైన వ్యక్తులకు 4000 రూపాయల పింఛన్లు అందిస్తామని అన్నారు. మోడీ ప్రభుత్వం 18 శాతం జీఎస్టీ పెంచడం వల్ల పేదవారు చితికి పోతున్నారని, కాంగ్రెస్ వస్తే జిఎస్టిని 12 శాతానికి తగ్గిస్తామని తెలిపారు. అలాగే రూ:120 పెట్రోల్ ను రూ:60కే అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా హుస్నాబాద్ మండల కేంద్రం నుంచి జనగాం వరకు ఫోర్ లైన్ రోడ్డు చేసుకుందామని హామీ ఇచ్చారు. నన్ను గెలిపిస్తే కరీంనగర్ సిటీని కోహినూర్ గా మార్చేస్తానని అన్నారు. నా తండ్రి దగ్గర ఒట్టు తీసుకున్న నా చివరి రక్తపు బొట్టు వరకు కరీంనగర్ ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

కరీంనగర్‌ను బండి అభివృద్ధి చేయలేదు : పొన్నం

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మీ ఆశీర్వచనాలతో అసెంబ్లీలో అడుగు పెట్టి మంత్రి పదవి కూడా తెచ్చుకున్నానని తెలియజేశారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తామని తెలియజేస్తారు. బండికి ఒకసారి అధికారమిస్తే కరీంనగర్ ను అభివద్ధి చేయలేదని, రాముని పేరుతో ఓట్లు దండుకుంటున్నారని, అభివద్ధి చేసి ఉంటే నేను అంబేద్కర్ సాక్షిగా బహిరంగ చర్చకు సిద్ధమని తెలియజేశారు. అంతేకాకుండా త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు పూర్తవుతాయని, ప్రతి ఒక్క రైతు పొలాలకు నీరు అందుతుందని తెలియజేశారు. ఈసారి మన అభ్యర్థి రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొంద్రాల దాము, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ పాషా, సింగల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు బండి కుమార్, బుర్ర ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, వాసాల శ్రీనివాస్, వంగపల్లి రాజు, చింతల బాలరాజు, పొడిశెట్టి వెంకటయ్య, లింగంపల్లి సారయ్య, మాజీ సర్పంచ్ తిరుపతి, పీరేళ్ళ లింగమూర్తి, ముకుంద రెడ్డి, మునిరాజు, మ్యాక రమేష్, త్రిమూర్తి, పులికాసి రమేష్, ఉల్లెంగుల రాజు, బందారపు శ్రీను, బెజ్జంకి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించలేకపోయాం

నవతెలంగాణ-టేక్మాల్ : మెరుగైన ఫలితాలు సాధించలేకపోయామని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. మంగళవారం 10వ తరగతిపరీక్ష ఫలితాలు వెలుపడ్డాయి. ఈ ఫలితాలు ఆశించదగ్గయే కానీ, మెరుగైన ఫలితాలు సాధించలేకపోయామని చెప్పారు. టేక్మాల్ మండలంలో బాలుర ఉత్తీర్ణత సంఖ్య 212 బాలుర ఉత్తీర్ణత శాతం 89.83 అని తెలిపారు. మండల ఉత్తీర్ణత శాతం 93.29 అని తెలిపారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన తెలంగాణ మాడల్ పాఠశాల విద్యార్థులు స్పందన, అనుష, నందిని, ప్రణతి 9.8 జీపీఏ సాధించారని, వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కోళ్ల ఫారాలలో బాల కార్మికుల బాధలు

కార్మికుల శ్రమను దోచుకుంటున్న యజమానులు పట్టించుకోని లేబర్ ఆఫీసర్లు పట్టించుకోవాలని పలువురు వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట



భారతదేశంలో బాల కార్మికులను పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృత నిశ్చయంతో ఉన్నప్పటికీ ప్రభుత్వంలోని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మండలంలోని కోళ్లఫారాలలో బాల కార్మికులు పనిచేస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. కార్మికుల పిల్లలకు కోళ్ల ఫారాల లో పనిలో పెట్టుకోవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా కార్మికుల పిల్లల చేత పనులు చేపిస్తున్నారని ప్రచారం జోరుగా వినిపిస్తున్నాయి, కార్మిక శాఖ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోళ్ల ఫారాల యజమానులు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని పీఎఫ్ సౌకర్యం కల్పించడం లేదని ఇన్సూరెన్స్ లాంటి పథకాలకు కార్మికులు నోచుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నిజాంపేట మండలంలో అన్ని రంగాలలో కలిపి దాదాపు పదివేల మంది కార్మికుల వరకు పనిచేస్తున్నారు, ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని పలువురు కార్మికులు కోరుతున్నారు కోళ్ల ఫారాలు యజమానులు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పని చేపిస్తున్నారని తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమను దోచుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని రంగాలలో కార్మికులను అడుగడుగునా మోసం చేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని శ్రమకు తగ్గ ఫలితం లభించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లేబర్ ఆఫీసర్లు ఎవరు మామూళ్లు వారు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కార్మిక శాఖ పటిష్టమైన చర్యలు తీసుకొని కార్మికులకు తగిన న్యాయం చేయాలని కనీస వేతనాలు ఇప్పించేలా లేబర్ ఆఫీసర్లు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గీతా పాఠశాల జయభేరి

ముప్పయేళ్ళలో గీతా పాఠశాల పురస్కారాలెన్నో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న గీతా పాఠశాల

నవతెలంగాణ-మనోహరాబాద్





గీతా పాఠశాల ప్రారంభించినాటి నుండి ఇప్పటి వరకు విజయ ప్రస్థానంలో కొనసాగుతుంది. ఎన్నో విజయాలతో పాటు మరెన్నో పురస్కారాలను అందుకుంది. ప్రతి సారి పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో ఉండడంతో పాటు విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో గీతా పాఠశాల ప్రత్యేక స్థానం సాందిందనే చెప్పాలి. ఈ సారి పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో విజయ భేరి మోగించారు. ఏగుడుగురు విద్యార్థులు 10 శాతం ఉత్తీర్ణత సాధించగా మరో పదిహేను మంది విద్యార్థులు 9.8 సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా గీతా పాఠశాల నిలిచింది. ప్రతి ఏటా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలతో...ఎంతో మంది విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్ ఉమల పర్యవేక్షణలో నేటి పదవ తరగతి ఫలితాలలో సైతం రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాలలో ఏడుగురు విద్యార్థులు 10 కి 10 ఫలితాలను సాధించగా మరో పదిహేను మంది విద్యార్థులు 9.8 ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్ ఉమ, డైరెక్టర్‌లు రాఘవెందర్‌గౌడ్, నారాయణగుప్త, ప్రిన్సిపల్ సీహెచ్. వెంకటకృష్ణారావ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేంరాజ్, మరియు ఉపాద్యాయులు విద్యార్థులను అభినందించారు.

కల్లెపల్లిలో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం..

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండలాధ్యక్షుడు ర్యాకం రాజు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఎన్నికల ప్రచారానికి స్వాగతం పలికారు.

పది ఫలితాల్లో నంగునూరు మండలం 100 శాతం ఫలితాలు

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలంలో 8 ఉన్నత పాఠశాలలు, నర్మెట కేజీబీవీ తో పాటు అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల మొత్తం పది పాఠశాలలో 363 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 363 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 23 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు మండల ఇన్చార్జి విద్యాధికారి ఎస్. యాదవ రెడ్డి తెలిపారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులు కదురూ శ్రీహర్ష, గొడుగు తేజస్విని, కదారి కృషిత, గౌరబోయిన అక్షయ, సొప్పరి హారిక, గరిపల్లి వైష్ణవి లు జడ్పీహెచ్ఎస్ నంగునూరు, గట్టు హారిక,పిల్లి శివకుమార్ బందారం వర్ష, కొల్పుల వైష్ణవి, రేకులపల్లి శశి,గెల్లు పవన్, కలకుంట్ల శ్రీనివాస్,సల్లారం దుర్గా ప్రసాద్ రెడ్డి లు జడ్పీహెచ్ఎస్ నర్మెట, కోత్వాల్ రామలింగేశ్వరి,ఉగ్గి వెంకటేష్ జడ్పీహెచ్ఎస్ మగ్దుంపూర్, ఖాతా అనుష జడ్పీహెచ్ఎస్ రాజగోపాల్ పేట, రమావత్ అరవింద్ జడ్పీహెచ్ఎస్ పాలమాకుల, ఎస్. శైలు జడ్పీహెచ్ఎస్ అంక్షాపూర్, కె. రిషిత జడ్పీహెచ్ఎస్ గట్ల మల్యాల, మోటం త్రిపుర, తోకల ధనుష, మాలోతు మీనాక్షి లు టిఎస్ఎంఎస్ అక్కెనపల్లి మొత్తం 23 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.